సాక్షి 24|7
చిత్తూరు
బుధవారం 3-1-2018



కాశీరావుపేటలో చిన్నారిని ఎత్తుకుని చెల్లెమ్మతో ఆప్యాయంగా మాట్లాడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురంలో తరలివస్తున్న జనసందోహం



మొక్కవోని దీక్షకు

జనాభివందనం

- వాల్మీకిపురంలో పోటెత్తిన అభిమానం
- పూలబాటలతో ప్రజలు ఆత్మీయ స్వాగతం
- 50 రోజుల్లో 700 కిలోమీటర్ల నడక పూర్తి
- అడుగడుగునా జననేతకు బ్రహ్మారథం

అడుగులు అప్రతిహతంగా పడుతున్నాయి. విమర్శలు పదునెక్కుతున్నాయి. నవరత్న పథకాలు మరింత రాటుదేలుతున్నాయి. సామాన్యుడిలో సామాన్యుడిగా కలసిపోతూ జననేత జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్న ప్రజాసంకల్ప యాత్ర సగటుజీవి హృదయాన్ని గెల్చుకుని విజయపథంలో పయనిస్తోంది. వ్యంగ్యోక్తులు..వెక్కిరింపుల అడ్డుగోడల్ని చీల్చుకుంటూ ప్రజల పక్షాన సాగిస్తున్న అలుపెరగని పాదయాత్ర యాభై రోజులు పూర్తి చేసుకుంది. దీక్షాసంకల్పంతో..పట్టుదలతో చేపట్టిన ఈ యాత్ర మంగళవారం సాయంత్రానికి ఏడొందల కిలోమీటర్లు సాగింది. జిల్లాలో అడుగుపెట్టింది మొదలు జనం నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. నాలుగేళ్లుగా టీడీపీ సర్కారు హయాంలో తాము పడుతున్న వేదనను విపక్షనేతకు వివరిస్తున్నారు.



కాశీరావు పేటలో అవ్వ చెబుతున్న సమస్యలను సావధానంగా వింటున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

- 2,7,8,9లో ▶

జన్మభూమికి నిరసన సెగ



యాదమరి మండలం తెల్లరాళ్లపల్లెలో పింఛన్లు, ఇతర సమస్యలపై ఎంపీడీఓ, అధికారులను నిలదీస్తున్న ప్రజలు

- పలుచోట్ల గ్రామ సభల బహిష్కరణ
- వాగ్వాదాలు, నిలదీతలతో చుక్కెదురు
- పోలీసుల సహకారంతో మొక్కుబడి నిర్వహణ
- అడుగడుగునా ప్రజా వ్యతిరేకత
- జన స్పందన లేక సభలు రద్దు

చిత్తూరు కలెక్టరేట్: జన్మభూమి మా–ఊరు కార్యక్రమం నిరసనలతో ప్రారంభమైంది. జిల్లావ్యాప్తంగా మంగళవారం ఐదో విడత ప్రారంభ కార్యక్రమంలో నిరసనలు పెల్లుబుకాయి. ఎస్ఆర్ పురం మండలంలో ప్రజలు గ్రామ సభను బహిష్కరించగా,

మిగతా 2వ పేజీలో ▶

అతివేగం చిదిమేసింది..

- గంగవరంలో ఆటోను ఢీకొన్న లారీ
- అక్కడికక్కడే ముగ్గురి దుర్మరణం
- ఆరుగురికి గాయాలు
- మృతులందరూ కూలీలే

- వివరాలు 3లో ▶



ప్రమాద దృశ్యం

సిగ్గుపడాల్సింది చంద్రబాబే

సీఎంపై ఎమ్మెల్యే ఆర్కే రోజా ధ్వజం

పుత్తూరు: 'అబద్ధపు హామీలు, తప్పుడు వాగ్దానాలతో గద్దెనెక్కినందుకు నువ్వు సిగ్గుపడాలి.. రుణమాఫీ చేస్తానని డ్వాక్రా మహిళలను, రైతులను మోసం చేసినందుకు.. బాబు వస్తానే జాబు వస్తుందని యువతను నమ్మించి నట్టేట ముంచినందుకు.. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయి రాష్ట్రం పరువు తీసినందుకు.. సంతలో పశువుల్లా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అందులో నలుగురికి మంత్రి పదవులిచ్చి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినందుకు నువ్వే సిగ్గుపడాలి' అంటూ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ధ్వజమెత్తారు. మంగళవారం పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తనకు ఓట్లేయకుంటే రాష్ట్ర ప్రజలు సిగ్గుపడాలని చంద్రబాబునాయుడు మాట్లాడడం ఆయన అహంకారానికి పరాకాష్టని విమర్శించారు. నాలుగేళ్లుగా రాష్ట్రాన్ని దోచుకుంటున్న ఆయన్ను చూసి రాష్ట్రమే సిగ్గుపడుతోందని తెలిపారు. గడచిన నాలుగు విడతల జన్మభూమి సభల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలను బుట్టదాఖలు చేసి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మరోసారి కార్యక్రమం నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల పేరుతో ఓడిపోయిన వారికి పెత్తనమిచ్చి గ్రామాల్లో రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రతిపక్షానికి చెందిన రెండో వార్డు కౌన్సిలర్ మునీభాయ్, ఆమె భర్త శీను జన్మభూమి సభలో ప్రజా సమస్యలపై నిలదీస్తే పోలీసులు వారిని స్టేషన్‌కు తరలించడాన్ని ఆమె ఖండించారు. వార్డు సమస్యలను ప్రస్తావించిన మహిళా కౌన్సిలర్‌ను ఏ హక్కుతో స్టేషన్‌కు తరలిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



జన్మభూమికి నిరసన సెగ


వెదురుకుప్పం మండలం పాతగుంటలో మధ్యాహ్నం 11.30 గంటలకు జనాలు రాకపోవడంతో ఖాళీగా ఉన్న ప్రాంగణం

▶ మొదటిపేజీ తరువాయి

పలుచోట్ల అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీశారు. దీంతో సభలు రసాభాసగా ముగిశాయి. చాలా గ్రామాల్లో అధికారులు సభలను పోలీసుల సహకారంతో నిర్వహించారు.

- ఎస్‌ఆర్ పురం మండలం ముదికుప్పం గ్రామ సభలో ప్రజలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఇచ్చిన వినతులకే దిక్కులేదంటూ గ్రామ సభను బహిష్కరించారు. అధికారులు చేసేదిలేక సభను నిర్వహించలేక వెళ్లిపోయారు. పెనుమూరు మండలం కేసీపల్లెలో ఉపాధి కూలీలకు, మరుగుదొడ్లకు బిల్లులు మంజూరు కాలేదని మహిళలు, కూలీలు ప్రత్యేకాధికారి సరస్వతిని, అధికారులను నిలదీశారు. వెదురుకుప్పం మండలం పాతగుంటలో ఎవరూ రాలేదు.
- కుప్పం నియోజకవర్గం కుప్పం మండలం కమటమూరు, చందం గ్రామాల్లో జనాలు రాకపోవడంతో గ్రామ సభను అధికారులు తూతూ మంత్రంగా నిర్వహించారు.
- తిరుపతి రూరల్ మండలంలో పలుచోట్ల రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయలేదని ప్రజలు గ్రామ సభలో వాగ్వాదానికి దిగారు.
- చిత్తూరు రూరల్ మండలం కుర్చివేడులో రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని అధికారులు, ఎంపీపీ సునీతను మహిళలు నిలదీశారు. పింఛన్లు పంపిణీ చేస్తామని వృద్ధులు, వికలాంగులను గ్రామసభలో గంటల తరబడి కూర్చోబెట్టారు.
- మదనపల్లె నియోజకవర్గంలో నీరుగట్టువారిపల్లెలో చేనేత కార్మికులు గ్రామ సభను అడ్డుకున్నారు. ఎమ్మెల్సీ దొరబాబును నిలదీశారు.
- నగరి 1వ వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడంలేదు. అలాంటప్పుడు జన్మభూమి కార్యక్రమాలు ఎందుకని టీడీపీ నాయకుడు చలపతి గ్రామ సభను అడ్డుకున్నారు. 2వ వార్డులో కౌన్సిలర్ మునీభాయి గత జన్మభూమిల్లో ఇచ్చిన సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదని అధికారులను నిలదీయడంతో పోలీసులు రంగప్రవేశం చేసి స్టేషన్‌కు తీసుకెళ్లి గ్రామ సభ అనంతరం వదిలిపెట్టారు.
- శ్రీకాళహస్తి 12వ వార్డులో జనాలులేక సాయంత్రం 4 గంటలకు టీడీపీ కార్యకర్తలు, నాయకులతో గ్రామసభను తూతూ మంత్రంగా నిర్వహించారు. ఒకటో వార్డులో కమిషనర్ ప్రసంగాన్ని ప్రజలు అడ్డుకున్నారు. పోలీసుల బందోబస్తు నడుమ సభను మమ అనిపించారు.
- వి.కోట మండలం కుమ్మరమడుగు గ్రామ సభలో రెవెన్యూ అధికారులు వెబ్ ల్యాండ్‌ను పూర్తిగా తప్పుల తడకతో భ్రష్టుపట్టించారని పలువురు రైతులు గ్రామ సభను అడ్డుకున్నారు.
- శ్రీకాళహస్తి నాలుగో వార్డు సభను స్థానిక ప్రజలు బహిష్కరించారు. ఉదయం 9గంటలకు సభ ప్రారంభం కావాల్సి ఉంది. స్థానిక వార్డు కౌన్సిలర్, వైఎస్‌ఆర్ సీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మిద్దెల హరి నిర్ణీత సమయానికి విచ్చేశారు. 12గంటల వరకు అధికారులెవరూ రాలేదు. మిద్దెల హరికి అర్జీలు సమర్పించి తాము జన్మభూమిని బహిష్కరిస్తున్నామంటూ స్థానికులు వెళ్లిపోయారు. మిద్దెల హరి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కాలువ సమస్యపై నిలదీస్తారనే అధికారులు రాలేదని విమర్శించారు.

జనాభివందనం


జగన్‌కు రైతు సమస్యలు వివరిస్తున్న రైతు విభాగం అధ్యక్షుడు ఆదికేశవులు రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి


వాల్మీకిపురంలో అభివాదం చేస్తున్న జగన్, చిత్రంలో చింతల, మిథున్

సాక్షి ప్రతినిధి, తిరుపతి :

వారసత్వ రాజకీయాలకు పెట్టింది పేరు పీలేరు. నల్లారి, చింతల కుటుంబాల వారే మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని, నలుగురైదుగురు మంత్రులనూ అందించిన ప్రాంతమిది. ప్రజా సంకల్పయాత్ర కారణంగా సోమవారం వాల్మీకిపురం వీధుల్లో జగన్నినాదం మార్మోగిపోయింది. అభిమాన నేతను తమ వూరికి స్వాగతం పలికేందుకు సిమెంట్ రోడ్లపై పూల వారథులు నిర్మించారు. వేలాది మంది మహిళలు రోడ్ల మీద నిలబడి రాజన్నబిడ్డకు ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామస్తుల అభిమానానికి విపక్షనేత జగన్‌మోహన్‌రెడ్డి ముగ్ధులయ్యారు. అభిమానాన్ని గుండెల్లో దాచుకుని, అవసరమైనపుడు రుణం తీర్చుకుంటానని అక్కాచెల్లెమ్మలకు హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు సీటీఎంలో ప్రజా సంకల్ప యాత్ర మొదలైంది. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ఉదయం ఏడు గంటలకే పెద్ద ఎత్తున అభిమానులు జగన్‌మోహన్‌రెడ్డి బస దగ్గరకు చేరుకున్నారు. లోపలి నుంచి బయటకు వచ్చిన విపక్షనేత జగన్‌మోహన్‌రెడ్డి 50వ రోజు (జిల్లాలో ఐదో రోజు) పాదయాత్రకు ఉపక్రమించే ముందు బస దగ్గరకు వచ్చిన పార్టీ ప్రముఖులు, అభిమానులను పలకరించారు. బద్వేలు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, పార్టీ రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డిలతో పాటు అక్కడే ఉన్న గోల్డెన్ వ్యాలీ విద్యా సంస్థల అధినేత రమణారెడ్డి, జేఎన్‌ఆర్ గ్రూప్ అధినేత జయనారాయణరెడ్డిలను పలకరించి కరచాలనం చేశారు. స్వీటు బాక్సుతో ఎదురొచ్చిన బద్వేలు నేత రమణారెడ్డిని పలకరించి స్వీటును ఆయన నోట్లోనే పెట్టి పాదయాత్ర వైపు అడుగులు వేశారు.


పాదయాత్రలో ఆకేపాటి అమరనాథరెడ్డి

ఉదయం నుంచీ వడివడిగా....

మంగళవారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వడివడిగా అడుగులు వేశారు. కొత్తవారిపల్లికి చేరుకోగానే సర్పంచి రెడ్డెమ్మ ఎదురొచ్చి హంద్రీనీవా నీళ్లు సీటీఎం చెరువుకు చేరేలా ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. దీనివల్ల ఆయకట్టు కింద గల 2 వేల ఎకరాలకు సాగునీరందే వీలుందని వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. కొంచెం ముందుకెళ్లగానే పీలేరు ఆయిల్‌ఫెడ్‌ను పునరుద్ధరింపజేయాలని పలువురు రైతులు కోరారు. కన్నీళ్లతో ఎదురొచ్చి తన గోడు వెళ్లబోసుకున్న సీటీఎం రాజమ్మను జగన్‌మోహన్‌రెడ్డి ఓదార్చారు. కళ్ల నుంచి ధారల్లా కారుతున్న కన్నీటిని ప్రేమగా తుడిచి ధైర్యాన్ని చెప్పారు. పూలవాండ్లపల్లి, కాశీరావుపేటల్లో రైతులు, మహిళలు రోడ్లకు ఇరువైపులా బారులు తీరి ఎదురు చూశారు. రెండు గ్రామాల్లోనూ ఆగి మహిళల్ని పలకరించిన జగన్ మధ్యాహ్నం 12 గంటలకు ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలిసి వాల్మీకిపురం చేరుకున్నారు.

కేలండర్ల ఆవిష్కరణ..

వాల్మీకిపురంలో భోజన విరామం తీసుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ నేతలు తయారు చేయించిన కేలండర్లను ఆవిష్కరించారు. పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు హరిప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన కేలండర్లను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకింది మధుసూదన్‌రెడ్డి పార్టీ అధినేతను కలిసి శ్రీకాళహస్తి స్వామి వారి ప్రసాదాన్ని, పట్టువస్త్రాన్ని అందజేశారు. మధ్యాహ్న సమయంలో ఎంపీ అవినాశ్‌రెడ్డి, మరికొందరు కడప జిల్లా నేతలు వచ్చి కలిశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు తరలి వచ్చిన అభిమానులతో వాల్మీకిపురం రోడ్లు కిటకిటలాడాయి.


వైఎస్సార్‌సీపీ జిల్లా వైద్యవిభాగం అధ్యక్షుడు డాక్టర్ హేమ కుమార్ రెడ్డిని సత్కరించిన జగన్, చిత్రంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

అతివేగం చిదిమేసింది..

అతివేగం ముగ్గురి ప్రాణాలను హరించింది.. ఆరుగురిని క్షత గాత్రులను చేసింది. గంగ వరం మండలంలో మంగళ వారం ఆటోను లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారంతా చిన్నాచితకా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నావారే.





ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో, ఘటనా స్థలంలో మృతులు సుబ్రమణ్యం, అలెక్స్(ఇన్‌సెట్)లో మున్నాబీ

- గంగవరం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ముగ్గురు మృతి, ఆరుగురికి తీవ్రగాయాలు



గాయపడిన షర్మిళ



షబ్న



గజేంద్ర



మేనక

గంగవరం:

గంగవరం మండలం కల్లుపల్లె సమీపంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గంగవరం సీఐ మధుసూదన్ కథనం మేరకు వివ రాల మేరకు.. కల్లుపల్లె వైపు నుంచి వస్తున్న ఆటోను మదనపల్లె వైపుగా వెళుతున్న లారీ వేగంగా ఢీకొంది. దీంతో ఆటోలోని ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. చిన్నమ నాయునిపల్లెకు చెందిన ఆటోడ్రైవర్ సుబ్రమణ్యం (40), పలమనేరు పాత పేటకు చెందిన అలెక్స్(54) ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మున్నాబీ (33) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఇక గంగవరం మండలం కల్లుపల్లె, సామురాజుపల్లె గ్రామాలకు చెందిన షర్మిళ (25) పార్థన (24), షబ్న(26), గజేంద్ర (30),మల్లిక (30), మేనక(26) తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం వేలూరు సీఎంసీకి, తిరుపతి రూయాకు తరలించారు. ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మల్లిక

పెద్దదిక్కును కోల్పోయారు..

చిన్నమ నాయునిపల్లెకు చెందిన సుబ్రమణ్యం ఆటో నడుపుతూ జీవనం సాగించేవారు. మంగళవారం జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడంతో ఆయన కుటుంబం వీధిన పడింది. ఇతనికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

పనికి వెళ్లొస్తూ..

పలమనేరు పాతపేటకు చెందిన అలెక్స్(54) పెయింటర్‌గా జీవనం సాగిస్తున్నారు. మంగళవారం కల్లుపల్లెలో పెయింట్ పనికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసమయంలో ప్రమాదంలో మృతి చెందారు.

మున్నాబీనే ఆధారం..

మండలంలోని సాము రాజుపల్లెకు చెందిన మున్నాబీ(33) మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంలో వారి కుటుంబం శోకసంద్రంలో మునిగి పోయింది. ఆరునెలలు క్రితం మున్నాబీ కుమారుడు గౌస్‌సీర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని ఇంకా మరిచి పోని ఆ కుటుంబం మంగళవారం జరిగిన రోడ్డు మున్నాబీని కూడా కోల్పోయింది. కూలి చేసి కుటుంబాన్ని పోషించే మున్నాబి మృతితో తమకు ఉపాధి లేకుండా పోయిందని బంధువులు వాపోయారు.

రెండేళ్లలో 8 మంది..

గత రెండేళ్లలో కల్లుపల్లె మలుపు 8 మందిని పొట్టన పెట్టుకొంది. గతంలో లారీ బస్సు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా.. 9మందికి తీవ్రగాయాలు, మరో ప్రమాదంలో ఆటో –లారీ ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందారు. తాజాగా మంగళవారం మరో ముగ్గురు ఇక్కడే మరణించారు. ఈ మలుపు వద్ద సూచికబోర్డులు, డివైడర్లు వంటి కనీస రక్షణ చర్యలు లేకపోవడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోయారు. కాగా ఈ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు కూడా ప్రమాదానికి కారణమవుతున్నాయని ఆరోపించారు.

గొర్రెపిల్లను కాపాడబోయి..

- చెరువులో మునిగి యువకుడి మృతి



మృతి చెందిన గోవిందరాజులు

కుప్పంరూరల్: తాను ప్రేమగా పెంచుకుంటున్న గొర్రెపిల్ల ప్రమాదవశాత్తూ నీటిలో పడింది. దాన్ని కాపాడే క్రమంలో ఓ యువకుడు నీటిలో మునిగి మృతి చెందాడు. ఈ ఘటన కుప్పం మండలం, కూర్మానుపల్లిలో చోటు చేసుకుంది. ఎస్ఐ లోకేష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కూర్మానుపల్లెకి చెందిన సుబ్రమణ్యం కుటుంబ సభ్యులు ఒక గొర్రె పిల్లను పెంచుకుంటున్నారు. సోమవారం సుబ్రమణ్యం కొడుకు గోవిందరాజులు (26) గొర్రెపిల్లను తీసుకుని మేత కోసం గ్రామ సమీపంలోని గౌనిచెరువు పరిసరాలకు వెళ్లాడు. తిరిగి ఇంటికొచ్చే సమయంలో నీటి కోసం వెళ్లి గొర్రెపిల్ల ప్రమాదవశాత్తు చెరువులో పడింది. దీంతో గోవిందరాజులు చెరువులో దూకి గొర్రెపిల్లను కాపాడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో చాలాసేపు నీటిలో గాలించాడు. చివరికి ఊపిరాడక అలసిపోయి నీటిలో మునిగి మృతి చెందాడు. సహచర కాపరుల సమాచారంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది సోమవారం గాలించినా ఫలితం లేకపోయింది. దీంతో మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో గోవిందరాజులు మృతదేహాన్ని బయటికి తీసుకుని పోస్టుమార్టం నిర్వహించారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి



సాయి మృతదేహం

తిరుపతి క్రైం: తిరుపతిలోని రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తి కదిలేరైలు ఎక్కుతూ ప్రమాదవ శాత్తూ రైలు కిందపడి మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. రైల్వే సీఐ ఆశీర్వాదం తెలిపిన వివరాల మేరకు .. తూర్పు గోదావరి జిల్లా గన్నవరానికి చెందిన సాయి(30) శ్రీవారి దర్శనం కోసం తిరుపతికి వచ్చి తిరుగు ప్రయాణంలో తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో స్వగ్రామానికి వెళ్లేందుకు సోమవారం రాత్రి రైల్వే స్టేషన్ చేరుకున్నాడు. అయితే అప్పటికే తిరుమల ఎక్స్‌ప్రెస్ కదలడంతో రన్నింగ్‌లో ట్రైన్ ఎక్కేందుకు యత్నిస్తూ సాయి ప్రమాదవశాత్తు కాలుజారి రైలుకింద పడ్డాడు. దీంతో మృతదేహం రెండుముక్కలై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించి బంధువులకు సమాచారం ఇచ్చారు.

టాస్క్‌ఫోర్స్ సిబ్బందిపై కత్తులతో దాడి

- గాల్లోకి రెండు రౌండ్ల కాల్పులు
- కానిస్టేబుల్‌కు గాయాలు
- 32 ఎర్రదుంగల స్వాధీనం



స్మగ్లర్లు వదిలివెళ్లిన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఆర్ఐ భాస్కర్, సిబ్బంది(ఇన్‌సెట్) స్మగ్లర్ల దాడిలో గాయపడిన కానిస్టేబుల్ హరికృష్ణ

తిరుపతి సిటీ: శ్రీవారి మెట్టు సమీపంలోని దేవుడి గుడి ప్రాంతంలో 60 మంది ఎర్రచందనం స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు మంగళవారం వేకువజామున ఒంటి గంట ప్రాంతంలో తారసపడ్డారు. అనంతరం స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులపై ఎర్రచందనం చెట్లను నరికేందుకు తెచ్చిన రంపాలు, కత్తులతో ఎదురుదాడికి దిగారు. అప్రమత్తమైన రిజర్వు ఇన్‌స్పెక్టర్ భాస్కర్, టీమ్ సభ్యులు రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. స్మగ్లర్ల దాడిలో కానిస్టేబుల్ హరికృష్ణ చేతికి గాయమైంది. ఆర్ఐ భాస్కర్ కథనం మేరకు.. సోమవారం రాత్రి ఆర్ఐ భాస్కర్, టీమ్ సభ్యులు శ్రీవారి మెట్టు నుంచి ఈతగుంట, విప్పమాను కాలువ ప్రాంతాల్లో కుంబింగ్ చేస్తుండగా దేవుడిగుడి ప్రాంతంలో స్మగ్లర్లు ఎర్రచందనం దుంగలతో తారసపడ్డారు. మొదట వారిని లొంగిపోవాలని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది హెచ్చరికలు జారీ చేశారు. అయిన స్మగ్లర్లు లెక్కచేయకుండా, వెంటనే దుంగలను కింద పడివేసి వారి వద్దనున్న కత్తులు, రాళ్లు, రంపాలతో టాస్క్‌ఫోర్స్ సిబ్బందిపై దాడి చేశారు.అనంతరం పరారయ్యారు.

సిబ్బంది తక్కువ కావడంతో..

స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందిపై దాడికి దిగిన సమయంలో ఆర్ఐతోపాటు 10 మంది టీమ్ సభ్యులు మాత్రమే కూంబింగ్ విధుల్లో ఉన్నారు. అంతే కాకుండా ఆ ప్రాంతమంతా కారు చీకటిలో అడుగు తీసి అడుగువేయలే కుండా ఉంది. దీంతో స్మగ్లర్లను పట్టుకోవడానికి సాధ్యపడలేదు. స్మగ్లర్లు వదిలేసి వెళ్లిన 32 ఎర్రచందనం దుంగలను సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కటింగ్ మిషన్ ద్వారా చెట్టు నుంచి దుంగలను వేరు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు భావిస్తున్నారు. కాగా పారిపోయిన స్మగ్లర్ల కోసం టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కూంబింగ్ మరింత ముమ్మరం చేశారు. వెంటనే విషయాన్ని ఐజీ కాంతారావుకు సమాచారం తెలియజేశారు.

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.



కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు



సా..గుతున్న ప్రాజెక్టు..!

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యమంటారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. అయితే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 70 శాతం పూర్తయిన ప్రాజెక్టును నాలుగేళ్లుగా పూర్తి చేయలేకున్నారు. జిల్లాలో 80వేల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో కేవీపల్లె మండలంలో ప్రారంభించిన అడవిపల్లె రిజర్వాయర్ పాలకుల నిర్లక్ష్యంతో నత్తనడకన సాగుతోంది.

- అడవిపల్లె రిజర్వాయర్ పనులు నత్తనడక
- వైఎస్సార్ హయాంలోనే 70శాతం పూర్తి
- అనంతరం వచ్చిన పాలకుల నిర్లక్ష్యం
- హంద్రీ–నీవా నీటికోసం రైతుల ఎదురుచూపు
- నెరవేరని ముఖ్యమంత్రి హామీలు
- రిజర్వాయర్ ప్రారంభమైతే 13 మండలాలకు సాగునీరు

కేవీపల్లె: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా హంద్రీ–నీవా ప్రాజెక్టు చేపట్టారు. జిల్లాలో 80 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో హంద్రీ–నీవా ప్రాజెక్టులో భాగంగా రూ.కోటితో కేవీపల్లె మండలంలో అడవిపల్లె రిజర్వాయర్‌కు శ్రీకారం చుట్టారు. వైఎస్సార్ హయాంలోనే 70 శాతం పనులు పూర్తికాగా, అనంతరం వచ్చిన పాలకుల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదు.

ప్రాజెక్టు ప్రారంభిస్తే...

అడవిపల్లె రిజర్వాయర్ ప్రారంభిస్తే వాయల్పాడు బ్రాంచ్ కెనాల్ 23 కిలోమీటర్ల ద్వారా 17,200 ఎకరాలు, నీవా బ్రాంచ్ కెనాల్ 114.677 కిలోమీటర్ల ద్వారా పీలేరు, పుంగనూరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో 62,800 ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. దీంతో జిల్లాలోని కేవీపల్లె, పీలేరు, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల, పాకాల, ఐరాల, పూతలపట్టు, తవణంపల్లె, బంగారుపాళెం, చిత్తూరు, గుడిపాల, పెనుమూరు మండలాల భూములకు సాగునీరు అందనుంది.



ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా..

2015 మే 7న స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడవిపల్లె రిజర్వాయర్‌ను సందర్శించారు. ఏడాదికంతా పనులు పూర్తి చేసి జిల్లాకు నీరందిస్తామని హామీ ఇచ్చారు. ముందుగా ఈ రిజర్వాయర్ సామర్థ్యం 1.418 టీఎంసీలు కాగా, 2.45 టీఎంసీల స్థాయికి పెంచుతామని ప్రకటించిన సీఎం, అదే రోజు పనులను పునః ప్రారంభించారు. అయితే ముఖ్యమంత్రి హామీ ఇచ్చి రెండేళ్లు పైబడినా పనులు ఇంకా కొనసాగుతుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే మునుపటి కలెక్టర్ రెండు సార్లు, ప్రస్తుత కలెక్టర్ ఒకసారి పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అయినా నేటికీ పనులు కొనసాగుతున్నాయి. ఏడాది కాలంగా తీవ్ర వర్షాభావంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడవిపల్లె ప్రాజెక్టు పూర్తయితే తమ పొలాలకు నీరందుతుందని ఆశిస్తున్నారు.


అడవిపల్లె రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు (ఫైల్)

ప్రారంభం ఎప్పుడో ?....

అడవిపల్లె రిజర్వాయర్ పనులు కొనసాగుతుండడంతో ఎప్పటికి ప్రారంభమవుతుందో ప్రశ్నార్థకంగా మారింది. పనులు ఎప్పటికి పూర్తవుతాయో.. నీరు ఎప్పుడందిస్తారోనని రైతులు ఎదురుచూస్తున్నారు. అడవిపల్లె రిజర్వాయర్‌లో ఎడమ కట్ట 633 మీటర్ల పొడవు, 37.20 మీటర్ల ఎత్తు, కుడి కట్ట 585 మీటర్ల పొడవు, 18.68 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు మట్టి పనులు మాత్రం పూర్తి చేశారు, రివిట్‌మెంట్ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే రిజర్వాయర్‌కు నీరొచ్చే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ చివరలో ప్రధాన పంప్ యూనిట్ పనులు జరుగుతున్నాయి. పనులు నత్తనడకన సాగుతుండడంతో పూర్తి కావడానికి మరో ఆరు నెలలైనా పడుతుందని స్థానికులు చెబుతున్నారు. అదిగో ఇదిగో హంద్రీ–నీవా నీరు ఇస్తామని అధికార పార్టీ నాయకులు, అధికారులు హామీలు గుప్పిస్తున్నారు. అయితే పనుల్లో పురోగతి అంతంతమాత్రంగా ఉండడంతో రైతులకు ఎదురుచూపులే మిగిలాయి.


నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్‌లోకి నీరొచ్చే ప్రధాన పంప్ యూనిట్

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

313.20°/115.42°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర



ఆరంభం అట్టర్‌ఫ్లాప్..

- తూతూ మంత్రంగా జన్మభూమి సభలు
- ముత్తిరేవు, పోలీసు కాలనీల్లో బోసిపోయిన సభ
- రేషన్‌కార్డుల మంజూరుపై లబ్ధిదారుల ఆగ్రహం

నియోజకవర్గంలో మంగళవారం నుంచి ప్రారంభమైన జన్మభూమి– మావూరు గ్రామసభలు మొక్కుబడిగా ప్రారంభమయ్యాయి. వృద్ధులు, మహిళా సంఘాల సభ్యులు తప్ప జనం మచ్చుకైనా కనిపించకుండా పోయారు. ఇక రేషన్ కార్డులు అధికారపార్టీ అనుయాయులకే దక్కడంపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.



ముత్తిరేవులో జనం రాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు



రేషన్ కార్డులపై అధికారులను నిలదీస్తున్న స్థానికులు



పోలీసు కాలనీలో.. వెలవెలబోతున్న సభ

చిత్తూరు కల్చరల్:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జన్మభూమి– మాఊరు కార్యక్రమం మంగళవారం చిత్తూరులో తూతూమంత్రంగా ప్రారంభమైంది. తొలుత కార్యక్రమాన్ని నగరంలోని 1, 2, 3, 4 ,5, 6 డివిజన్లలో చేపట్టారు. అయితే అధికారుల అలసత్వం కారణంగా అన్ని చోట్ల సభ గంట, గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. తర్వాత సభను అరగంట పాటు తూతూమంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు. కేవలం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి సభ నుంచి అధికారులు వెళ్లిపోయారు.

ముత్తిరేవులో చప్పగా..

ముత్తిరేవులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం గంటన్నర అవుతున్నా ప్రారంభం కాలేదు. దీనికి ప్రధాన కారణం సభకు జనాలు రాకపోవడమే. అధికారులు సభకు రండమ్మా.. రండమ్మా అంటూ ప్రజలను బతిమిలాడుకున్నా వారు రాలేదు.

మురకంబట్టులో ఆలస్యం..

మురకంబట్టులో నిర్వహించిన జన్మభూమి సభ గంటపాటు ఆలస్యంగా ప్రారంభించారు. సరిగ్గా 10 గంటలకు ప్రారంభించి..11 గంటలకే సభను ముగించారు. సభ దృష్టికి ప్రజలు సమస్యలను తీసుకొచ్చిన అధికారులు పట్టించుకోలేదు. మధ్యాహ్నం 2 గంటలకే అర్జీలను తీసుకుంటామని తేల్చి చెప్పారు. అలాగే పోలీసు కాలనీ, దొడ్డిపల్లి, మురకంబట్టు ప్రాంతాల్లో కూడా రేషన్‌కార్డు మంజూరుపై అధికారులను నిలదీశారు. పోలీసు కాలనీలో ఓ వ్యక్తి తన రేషన్ కార్డు మంజూరు కాలేదని ఏఎస్ఓ సౌందర్‌రాజన్ నిలదీశాడు.

గుడిపాలలో..

గుడిపాల: ప్రతి ఒక్క తెల్లరేషన్ కార్డుదారునికి సంక్రాంతి కానుకలు అందే విధంగా చూడాలని తహసీల్దార్ బెన్నురాజ్, ఎంపీడీఓ మల్లికార్జున తెలిపారు. మంగళవారం మండలంలోని బండపల్లె, చిత్తపార, వెప్పాలమానుచేను పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది.

చిత్తూరు రూరల్‌లో..

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలం బీఎన్ఆర్‌పేట, కుర్చివేడు పంచాయతీల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు సాదాసీదాగా నిర్వహించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి పంపించేశారు. ఆ తర్వాత ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వెళ్లిపోయారు. కుర్చివేడు పంచాయతీలో రేషన్ కార్డు రాలేదని చాలా మంది అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీశారు. అలాగే రోడ్డు, దారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎంపీపీ సునీత, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాసన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి..

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమిని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సత్యప్రభ, నగర మేయర్ కఠారి హేమలత అన్నారు. నగరంలోని వివిధ వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్ని సమస్యలు, పథకాలు, చేసిన అభివృద్ధి పనులపై ప్రసంగించారు. చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.


ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు



వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు

చిత్తూరు రూరల్: వరి సాగులో ఆధునిక పద్ధతులు ఉపయోగిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఏరువాక, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త రాజశేఖర్ నాయుడు పేర్కొన్నారు. చిత్తూరు మండలం కమ్మపల్లి, తాళంబేడు, కృష్ణాపురం, పచ్చనిపల్లి పరిసర ప్రాంతాల్లో సాగైన వరి పంటను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సంప్రదాయ రీతిలో నారు నాటే పద్ధతితో పోలిస్తే ఆధునిక పద్ధతులైన శ్రీ, డ్రమ్‌సీడర్‌తో ఖర్చును భారీగా తగ్గించవచ్చన్నారు. శ్రీవరి పద్ధతిలో ఎకరాకు 2 కిలోల విత్తనం, డ్రమ్ సీడర్ పద్ధతిలో ఎకరాకు 12 నుంచి 15కిలోల విత్తనం సరిపోతుందన్నారు. పైరు పొట్ట దశ వరకు ఆరుతడి పద్ధతిలో నీటిని ఆదా చేయవచ్చు అన్నారు. ఏరువాక శాస్త్రవేత్త బాలహుస్సేన్ రెడ్డి పాల్గొన్నారు.

రుణపాశం..!



"రైతు శ్రేయస్సే ధ్యేయం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం.. టీడీపీకి ఓట్లు వేసి అధికారాన్ని కట్టబెడితే, రుణగ్రస్తులుగా ఉన్న రైతులను ఆదుకుంటాం..రుణాలన్నీ మాఫీ చేస్తాం.. వ్యవసాయానికి రోజుకు 9 గంటల నిరంతర విద్యుత్ అందించి, పంటల సాగుకు తోడ్పాటునిస్తాం.." ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలివి. తీరా గద్దెనెక్కాక ఇందులో ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయకపోగా, రైతులను మరింత కష్టాల్లోకి నెట్టేశారు. ప్రకటించిన మేర రుణమాఫీలోనూ మూడో విడత మాఫీ నిధులు రైతులకు అందని ద్రాక్షలా మారింది. ఫలితంగా ప్రస్తుత అధికార పార్టీ గద్దెనెక్కి నాలుగేళ్లు కావస్తున్నా రైతులను రుణపాశం వెంటాడుతూనే ఉంది

- రైతులకు తీరని రుణ కష్టాలు
- వడ్డీలకు కూడా చాలని మాఫీ మొత్తాలు
- రూ. 5,810 కోట్లకు గాను రూ.1,430 కోట్లు మాత్రమే మాఫీ
- అందని ద్రాక్షలా మూడో విడత రుణమాఫీ



చిత్తూరు (అగ్రికల్చర్): జిల్లాలోని రైతులకు ఏళ్లతరబడి రుణాల కష్టాలు తీరకపోగా, మరింత అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నారు. ఏటా ప్రకృతి వైపరీత్యాలతో రైతులు పంటలను కోల్పోయి నష్టాలను చవిచూస్తున్నారు. ఫలితంగా రైతులు ఆర్థిక ఇబ్బందులతో పంటల సాగుకోసం ఎప్పటికప్పుడు అప్పులు చేయాల్సిన దుస్థితి. ఈ క్రమంలో 2013 డిసెంబరు 31 నాటికి జిల్లాలోని రైతులు 8,69,721 ఖాతాల కింద బ్యాంకుల్లో రూ.7,693.75 కోట్ల మేరకు రుణపడి ఉన్నారు.

తొలి సంతకమే అపహాస్యంపాలు..



ఒక్క సంతకంతో పంట రుణాలను మాఫీ చేసి రైతులకు ఉపశమనం కల్పిస్తామని ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు ఊరూవాడా ఊదర గొట్టిన విషయం విదితమే. ఆ ప్రభావంతో ఎన్నికల్లో గెలిచిన చంద్రబాబునాయుడు 2014 జూన్ 8న సీఎంగా ప్రమాణస్వీకారం చేశాక రుణమాఫీపై చేసిన తొలి సంతకమే అపహాస్యం పాలైంది. పంటరుణాల మాఫీ విధివిధానాల రూపకల్పనకు కోటయ్య కమిటీని నియమిస్తూ తొలి సంతకం చేశారు. ఆ కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు ఒక్కో కుటుంబానికి రూ.1.5 లక్షల రుణం (రూ.లక్ష పంట రుణం, రూ.50వేలు బంగారం కుదువపెట్టి తీసుకున్న పంట రుణం) మాఫీ చేస్తామన్నారు. ఆమేరకైనా చేశారా అంటే.. అదీ లేదు. ఒక్కో కుటుంబానికి గరిష్టంగా మాఫీ చేసే రూ.1.50లక్షలను ఐదు దశల్లో అందిస్తామంటూ చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే పంట రుణాల మాఫీకి లబ్ధిదారుల వివరాలు పంపాలని బ్యాంకర్లను 2014 ఆగస్టు 14న ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు రుణవిముక్తికి ప్రతిపాదనలు పంపడానికి 30 అంశాలతో కూడిన ప్రొఫార్మాను బ్యాంకర్లకు అందజేసింది.

మాఫీ ఇలా..


రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో 3,47,352 మందికి గాను రూ.530,38,59,546 మేరకు, రెండో విడతలో రూ.339,07,18,454 మేరకు రైతుల ఖాతాలకు జమ చేసింది. మూడో విడతలో రూ.274.38 కోట్లు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం, అందులో ఇప్పటి వరకు రూ.110 కోట్ల మేరకు మాత్రమే రైతుల ఖాతాలకు జమ చేసింది. మిగిలిన మొత్తం ఇంత వరకు రైతుల ఖాతాల్లోకి జమ కాలేదు. ఇదిగాక ఇంకా రూ.286.17 కోట్ల మేరకు రైతుల ఖాతాలకు జమ కావాల్సి ఉంది.



2013 డిసెంబరు 31 నాటికి..

మొత్తం వ్యవసాయ రుణాల ఖాతాలు	8,69,721
మొత్తం వ్యవసాయ రుణాలు	రూ. 7,693.75 కోట్లు
బంగారం, పంటరుణాల ఖాతాలు	7.55,270
బంగారం, పంట రుణాలు	రూ. 5,810.84 కోట్లు
స్వల్పకాలిక పంట రుణాల ఖాతాలు	68,671
స్వల్పకాలిక పంట రుణాలు	రూ. 1,129.75 కోట్లు
వ్యవసాయ టర్మ్ లోన్ ఖాతాలు	45,780
వ్యవసాయ టర్మ్ లోన్లు	రూ. 753.16 కోట్లు


ప్రతిపాదనల్లోనే వడపోత..



జిల్లాలోని రైతులు 2013 డిసెంబర్ 31వ తేది నాటికి 8,69,721 ఖాతాల కింద రూ. 7,693.75 కోట్ల మేరకు రుణాలు తీసుకుని ఉన్నారు. ప్రభుత్వం ఆదేశించిన నిబంధనల మేరకు బ్యాంకర్లు రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంకు ఖాతా నంబర్లు, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు తదితరాలను అనుసంధానం చేసి మొత్తం 4.73 లక్షల మంది రైతులకు గాను రూ.3,486.50 కోట్ల మేరకు రుణమాఫీ వర్తింపజేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం దీనిపై మరో మెలిక పెడుతూ ఎస్‌ఎల్‌బీసీ (రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ) తీర్మానాల మేరకు మరింత వడపోత చేపట్టింది. దీంతో ఆఖరుకు 3,47,352 మంది రైతులకు గాను రూ.1,430 కోట్ల మేరకు రుణాలను ఐదు విడతల్లో మాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది.

అందని ద్రాక్షలా మూడో విడత మాఫీ..

రైతులకు ప్రకటించిన మేరకు రుణమాఫీ చేయడంలోనూ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. మొదటి విడతలో రుణమాఫీ మొత్తాలను రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేశారు. తరువాత రెండో విడత రుణమాఫీ సమయంలో మిగిలిన మాఫీ మొత్తాలకు రుణ ఉపశమన పత్రాలు అందించారు. ఈ రుణ పత్రాలను బ్యాంకుల్లో చూపెట్టి ఆధార్ కార్డును అనుసంధానం చేసుకుంటేనే రుణమాఫీ మొత్తాలు జమయ్యేలా ఆంక్షలు పెట్టారు. దీంతో రైతులకు మరోమారు తిప్పలు మొదలయ్యాయి. కొందరు రైతుల రుణ ఉపశమన పత్రం, ఆధార్ అనుసంధానంలో బ్యాంకర్లు పొరపాట్లు చేయడంతో మాఫీ మొత్తాలు పడక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇక మూడో విడత రుణమాఫీ కింద జిల్లాకు రూ.274 కోట్లను ప్రభుత్వం అందించాల్సి ఉండగా, ఇంతవరకు రూ.110 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలకు జమచేసింది. రైతులు బ్యాంకర్లను సంప్రదిస్తే.. దురుసుగా ప్రవర్తించడం, మరోమారు రుణ ఉపశమన పత్రం, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు తెచ్చివ్వాలంటూ తిప్పించుకుంటున్నారు. బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరువలన రైతులకు రుణమాఫీ మొత్తాలు వస్తాయనే నమ్మకం పూర్తిగా పోయింది.



రైతులకు తప్పని తిప్పలు..

రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో నెరవేర్చి ఉంటే రైతు కష్టాలు తీరేవి. అయితే రుణమాఫీకి పలు ఆంక్షలు విధించడం, కమిటీలు తదితరాల నిబంధనలతో కనీసం వడ్డీలు కూడా మాఫీ కాక మరింత అప్పుల్లోకి రైతులు కూరుకుపోయారు. రుణమాఫీ అవుతుందని భావించిన రైతులు సకాలంలో రుణాలను చెల్లించకపోవడంతో రెన్యువల్ కాలం కూడా గడిచిపోయింది. దీంతో బ్యాంకర్లు 13.75 శాతం వడ్డీని రుణాల మొత్తాలపై వేశారు. అధిక వడ్డీల వల్ల రైతులపై ఏటా రూ.950 కోట్ల మేరకు భారం పడింది. బంగారు నగల తాకట్టు గడువు ముగియడంతో బ్యాంకర్లు వేలం నోటీసును జారీ చేశారు. చేసేదిలేక రైతులు రుణాలను రెన్యువల్ చేసుకునేందుకు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది.

చంద్రబాబును నమ్మి మునిగిపోయాం

రుణమాఫీ అవుతుందని చంద్రబాబును నమ్మి మోసపోయాం. నాకు బ్యాంకులో పంటరుణం రూ.56 వేలు మాఫీ కాలేదు. పలుమార్లు అధికారులకు, జన్మభూమి సభల్లో విన్నవించినా ఫలితం లేకపోయింది. పంటల్లో దిగుబడి అంతంతమాత్రంగానే ఉండడంతో రుణాలు చెల్లించలేక వడ్డీలు పెరిగిపోతున్నాయి. పంటలు వేయాలంటే మరిన్ని అప్పులు చేయాల్సిన పరిస్థితిలో దిక్కుతోచట్లేదు.

- సుధాకర్‌శెట్టి, మోటాకంపల్లె, ఐరాల మండలం





వడ్డీకి కూడా సరిపోలేదు

నాకు రూ.1.50లక్షల మేరకు బ్యాంకులో పంట రుణం ఉంది. రుణమాఫీ కింద ఇప్పటివరకు రూ.36వేలు మాత్రమే మాఫీ అయ్యింది. ఇంతవరకు మూడో విడత రుణమాఫీ డబ్బులు ఖాతాలో జమ కాలేదు. బ్యాంకర్లు మాత్రం నోటీసులు పంపి రుణం చెల్లించాలని వేధిస్తున్నారు. పంటలు సాగు చేయాలంటే డబ్బులు లేక ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తోంది.

- చౌటు రెడ్డి, పెరుమాళ్లపల్లె, యాదమరి మండలం

50 రోజుల్లో 700 కి.మీ.

సాక్షి ప్రతినిధి, తిరుపతి :

ఇడుపులపాయలో ప్రారంభమైన ప్రజా సంకల్ప యాత్ర మంగళవారం సాయంత్రానికి 700 కిలోమీటర్లకు చేరుకుంది. ఈ నెల 28న జిల్లాలోకి ప్రవేశించిన యాత్ర తంబళ్లపల్లె, కురబలకోట, మదనపల్లె, చినతిప్పసముద్రం, వాల్మీకిపురం మండలాల్లో పూర్తి చేసుకుంది. నేడు కలికిరికి చేరుకోనుంది. 700 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చింతపర్తి పెట్రోలు బంకు దగ్గర నేరేడు మొక్కను నాటారు. సాయంత్రం 6 గంటలకు ఆయన రాత్రి బసకు చేరుకున్నారు. మంగళవారం నాటి పాదయాత్రలో వైఎస్ జగన్‌తో పాటు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తలశిల రఘురాం, ఎమ్మెల్యేలు దేశాయ్ తిప్పారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, ఆకేపాటి అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పార్టీ అధినేతను కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పారు.



చింతలవారి పల్లె వద్ద అక్కాచెల్లెమ్మలను పలకరిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



పూల బాట

ప్రజా సంకల్పయాత్రకు అడుగడుగునా జనం బ్రహ్మరథం పడుతున్నారు. జననేత తమ గ్రామాల మీదుగా వస్తున్నాడని తెలిసి పలువురు రోడ్లను పూలతో అలంకరించి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. మంగళవారం మదనపల్లె రూరల్ మండలం సీటీఎం నుంచి ప్రారంభమైన యాత్ర పీలేరు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. వాల్మీకిపురంలోని పింగాణి ఫ్యాక్టరీ సమీపంలో మహిళలు జై జగన్ అంటూ పూలతో రోడ్డుపై అలంకరించడం చూపరులను ఆకట్టుకుంది. వాల్మీకిపురం వెంకటరమణ స్వామి ఆలయం ముందు నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు దాదాపు 500 మీటర్ల పొడవున పూలబాట వేశారు.

- మదనపల్లె రూరల్

మాకు దిక్కులేదన్నా



'అన్నా ఈ జిల్లాలో ఏఎన్‌ఎంలకు సమానంగా సెకండ్ ఏఎన్‌ఎంలమైన మేం కూడా కష్టపడి పనిచేస్తా ఉండాం. గర్భవతుల్ని హాస్పిటల్‌కు తీసుకుపోయి.. పిల్లోలకు సూది మందు వేసి.. హై రిస్క్ కేసులు చూసి.. నిత్యం రోగుల సేవకే అంకితమవుతున్నాం. తెల్లారి 8 గంటలకు పోతే ఇంటికి వచ్చేపాటికి సాయంకాలం అవతా ఉండాది. ఇప్పటికి 15 పదేళ్లకు పైనే పనిచేస్తా ఉండాం. మాకిచ్చే జీతాలు అంతంతమాత్రమే. ఫస్ట్ ఏఎన్‌ఎంకు నెలకు రూ.50 వేలు వస్తా ఉంటే మాకు రూ.10 వేలు ఇస్తా ఉండారు. ఇదెక్కడి న్యాయం అన్నా..' అంటూ చిన్నతిప్పసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన లక్ష్మీదేవి, అరికలమ్మ, మమత వాపోయారు. సీటీఎం క్రాస్ వద్ద తమ గోడు జననేతకు చెప్పుకుని కుమిలిపోయారు. చాలీచాలని వేతనంతో కుటుంబం గడవడం కష్టంగా ఉందని వాపోయారు. తమను పర్మినెంట్ చేయాలని విన్నవించారు.

–చిత్తూరు అర్బన్

పల్లెల్లో పండగ కళ



ప్రజాసంకల్పయాత్రలో భాగంగా పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. వాల్మీకిపురం మండలంలోకి ప్రవేశించిన యాత్రకు జనం బ్రహ్మరథం పట్టారు. గ్రామ ముఖద్వారాల వద్ద అరటి పిలకలు, బంతిపూలు, మామిడి తోరణాలు, ఫ్లెక్సీలు కట్టారు. జననేతకు ఆత్మీయంగా స్వాగతం పలికారు.

- పలమనేరు

జీతాలు పెంచలేదన్నా..

ప్రజాసంకల్పయాత్రలో భాగంగా కాశీరావుపేటలో జననేతను సంఘమిత్రలు కలిశారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు సంఘమిత్రలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఫిర్యాదు చేశారు. ఎన్నికల హామీల్లో సంఘమిత్రలను పర్మినెంట్ చేస్తామని చెప్పారని.. ఇప్పటి వరకు కనీసం వేతనాలు కూడా పెంచలేదని వాపోయారు.

- చిత్తూరు, సాక్షి





పండుటాకుల ఆరాటం

మహానేత తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మలు ఉత్సాహం చూపుతున్నారు. వాల్మీకిపురం పింగాణి ఫ్యాక్టరీకి చెందిన లక్ష్మీనరసమ్మ దివ్యాంగురాలు. నడవలేదు. ఇదే కాలనీకి చెందిన పుల్లయ్య పూర్తిగా అంధుడు. రెడ్డెమ్మ, కృష్ణమ్మ, లక్ష్మయ్య, నాసీర్, మల్లమ్మ, జునేదా, జ్యోతి, బాబాసాహేబ్‌లూ వృద్ధులే. తమ సమస్యలు చెప్పుకునేందుకు ప్రజాసంకల్పయాత్రకు తరలివచ్చారు. దారిలో జననేత కోసం ఎదురు చూడడం కన్పించింది.

రైతు రాజ్యం మళ్లీ రావాలి

'రాజన్న పాలనలో రైతులు సుభిక్షంగా ఉండేవారు. వర్షాలు సమృద్ధిగా కురిసేవి. పంటలు బాగా పండేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అడుగడుగునా కష్టనష్టాలే. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామన్నా' అంటూ విఠలం గ్రామానికి చెందిన రైతులు మునిచంద్రయ్య, చెంచయ్య వాపోయారు. ఎద్దుల బండిపై ప్రజాసంకల్పయాత్రలో పాల్గొని ప్రత్యేకతను చాటుకున్నారు. రైతు రాజ్యం జగనన్నతోనే సాధ్యమన్నారు.

– తిరుపతి మంగళం



పాదయాత్రలో పాల్గొన్న గుడిపూడి అంకయ్య



వెంకటయ్య

నమ్మకమే నడిపిస్తోంది

గుంటూరు జిల్లా, వినుకొండ నియోజకవర్గం, ఏనుగుపాళ్యానికి చెందిన గుడిపూడి అంకయ్య, తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తికి చెందిన వెంకటయ్య దివ్యాంగులు. సక్రమంగా నడవలేరు. కానీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబమంటే ఎంతో ఇష్టం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రలో కడదాకా ఆయన వెంటే ఉండాలనుకున్నారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు నడవాలని నిశ్చయించుకున్నారు. ఒకరు రిక్షాపైన, మరొకరు ఊతకర్రతో నడుస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. వారి సంకల్పానికి స్థానికులు సలాం కొట్టడం కన్పించింది.

– వాల్మీకిపురం



అన్నను చూడాలని..



ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం



బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం



వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత



జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు



వెల్లివిరిసిన ఆనందం..

Praja Sankalpa Yaatra





అవ్వకు ఓదార్పు..



భరోసానిస్తూ..

బ

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెర
అడుగ



పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.



అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ

సమస్య

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు. – చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య

"నేను పుట్టు గుడ్డివాడిని. జ
కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న
తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూ
సామి గొంతు వింటే సాలనుకున్నా
నాడు. నాతో మాట్లాడినాడు. నా బ
ఇంతకన్నా ఏం కావాలి సామీ.." అ
చెందిన దేశయ్య తన సంతోషాన్ని
తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డ
నేత కోసం ఎదురు చూస్తున్నాడు..
హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు
ఆనందానికి లోనయ్యారు.


...దంపప్పును స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

...గని ...లు



● **ఆనంద హేల**


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

● **మమతానురాగం**


జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


...లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

...సంతోషం!



...నాల బాధల్ని తెలుసు... వస్తా ఉండాడని ...డలేను. కనీసం ఆ ... కానీ అన్న నన్ను తాకి ...గోగులు అడిగినాడు. ...అంటూ వాల్మీకిపురానికి ...వ్యక్తంచేశారు. ఆయన ... పక్కన నిలబడి జన... ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మో...కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని...

పరిహారం ఇవ్వలేదన్నా



‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఊరి చివరనే పూరిపాకలు



‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సస్పెన్షన్

పులిచెర్ల(కల్లూరు) : పులిచెర్ల మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్వరూపారాణిని సస్పెండ్ చేస్తూ మంగళవారం కలెక్టరు ప్రద్యుమ్న ఆదేశాలు జారీ చేశారు. పులిచెర్ల మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందాయి. కల్లూరులో అవినీతి జరిగిందని వచ్చిన ఫిర్యాదుపై కలెక్టరు విచారణకు ఆదేశించారు. డీపీఓ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు దీనిపై విచారణ చేపట్టారు. రేషన్‌కార్డు నంబర్లు మార్చి లబ్ధిదారులకు కాకుండా వేరే బ్యాంకు ఖాతాల్లోకి నగదు బదిలీ చేసినట్లు గుర్తించారు. రూ.7.32 లక్షలు ఇతర ఖాతాల్లోకి వెళ్లినట్టు గుర్తించారు. ఏఈ స్వరూపారాణి తన లాగిన్‌ను పులిచెర్ల పంచాయతీ కార్యదర్శికి ఇచ్చానని చెప్పడాన్ని అధికారులు బాధ్యతా రాహిత్యంగా భావించారు. 2017 డిసెంబర్ 15వ తేదీన ఇచ్చిన నివేదికపై ఆమెకు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆమె ఇచ్చిన వివరణను పరిశీలించిన కలెక్టరు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వైఎస్సార్ సీపీలోకి
ఆరుగురు మాజీ కౌన్సిలర్లు

మదనపల్లె రూరల్: మదనపల్లెకు చెందిన ఆరుగురు మాజీ కౌన్సిలర్లు మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురంలో వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరారు. మాజీ కౌన్సిలర్లు నాగార్జున బాబు(గాంధీ), పసుపులేటి హేమలతా రమేష్, మధుసూదన్‌రెడ్డి, రాజ్ శ్యామ్, రమణమ్మ, పఠాన్‌బాబుతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలు దేవత సతీష్, కోకోపీట్ కంచికొమ్మల శ్యామ్‌కుమార్, సుబ్బు, శ్రీనాథ్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువాలు వేసి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు.


జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న హేమలతా రమేష్

సాక్షి క్లాసిఫైడ్స్



COACHING
■ SI, గ్రూప్ II, IV, VRO, కానిస్టేబుల్, SSC, Bank పరీక్షలకు తిరుపతిలో ఉచిత శిక్షణ బిగ్ లెర్నింగ్స్. M.R.Palli, Tirupati, Contact: 76809 66718. [T-193]

DIRECT FINAL YEAR
■ BA, B.Com, B.Sc, BLIS, BBA, MA, M.Com, MBA, MCA, MLIS, DIP, B.Tech, M.Tech, Ph.D, Yearwise & ఒకేసం.లో కూడా పూర్తి చేసుకొనే అవకాశం. 9032030124,125, [T-2600]

■ Engineering Completion within 1yr (Dicontinued Students only)Ure Trust, Indian Bank Backside, Biragipatteda, Tirupati, 7661000079, 09282228679. [T-3000]



FLAT FOR SALE
■ తిరుపతి, K.T.రోడ్డులో లక్ష్మిఅపార్ట్‌మెంట్ నందు అన్ని వసతులు గల 2 BHK కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్ర: 9515125854, 9885634077. [T-881994]

FOR SALE
■ చిత్తూరు జిల్లా ఐరాల మండలం కాణిపాకం-పాటూరుమార్గమధ్యలో ఐరువారపల్లి గ్రా. శేషమ్మ చెరువు దగ్గర మెయిన్‌రోడ్‌కి 10ఎ.ల మామిడితోపు నీటి సౌకర్యంతో అమ్మబడును. 9441096272, 9440703168. [T-0890790]

PLOTS FOR SALE
■ తిరుచానూరు బ్రాహ్మణపట్టు వద్ద TTD ల్యాండ్స్ ప్రక్కన Tuda అప్రూవల్ ప్లాట్స్ సేల్స్‌కు కలవు. Sqft Rs.650 మాత్రమే. Jan 3 నుండి15 తేదీ వరకు Plot Book చేసుకున్నవారికి 1/2 Kg వెండి ఫ్రీ. ✆ 9000185213, 9885548822. [T-194]



■ M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2590]

WANTED LANDS
■ స్థలములు కావలెను. Wanted Lands సంప్ర|| 7060155247, 8449459755 [G-607]


BUSINESS SERVICES


BUSINESS OFFER
■ మెట్రో ఎంటర్‌ప్రైజెస్: తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మెషన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం|| బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 9885604905 [G-676397]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీమాధా కాండిల్స్. ఫోన్ : 75501 73997 / 75501 73998. [V- 688774]

HEALTHCARE


AYURVEDA
■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గుళికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

OBESITY


WEIGHT LOSS
■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పు లు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]





■ చిత్తూరు,తిరుపతి నగరల్లోని ప్రముఖ బ్రాండెడ్ బట్టల షోరూంలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్‌మెన్ కావలెను. స్థానికులకు ప్రాధాన్యత. 9652364599, 9441391633. [T-0941561]

■ పార్ట్‌టైం-జీ:5000,ఫుల్ టైం-జీ:10,000 నుండి ఆపైన+ పించను+లోన్ లభించును. తిరుపతి, రేణిగుంట, పుత్తూరు నందు ఆఫీసు, రూం కల వారు అధిక ఆదాయంకై సంప్ర: 9392605869. [T-0890648]

■ ఉద్యోగఅవకాశములు: జిల్లాలోని SC,ST, ముస్లిం, క్రిస్టియన్, గ్రామీణ ప్రాంత యువతీ,యువకులకు కేంద్ర ప్రభుత్వ పథకం స్కిల్ ఇండియా ద్వారా ఉచిత శిక్షణ మరియు ఉద్యోగం కల్పించబడును. అ:8వ తరగతి ఆపైన, వ:18-35 సం.లు శిక్షణలో ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించబడును. ✆ 7330617965, 9618473810. [T-0890780]

■ రేణిగుంట, ప్రముఖ కంపెనీలో Diploma చదివిన Ladies కావలెను. జీతం: 10వేలు, Age: 30yrs, Contact Cell: 9502841942. [T-881997]

■ లోకల్‌జాబ్స్/స్పాట్ జాయినింగ్.ప్రముఖ ఫైనాన్స్ సంస్థలో టెలికాలర్స్(F-10),SSC to డిగ్రీ, డేటా ఎంట్రీ Op.(M/F-10)డిగ్రీ (withTyping) Exp. జీ: 10,000,టైమింగ్స్:10A.M-5P.M. 9030407788. [T-0890647]

■ సూర్యహాస్పిటల్‌లోపనిచేయుటకు ANM/ GNM సిస్టర్స్PROలు ఫార్మసిస్టులు,ఆయమ్మలు&Tally తెలిసిన అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం.రెడ్డి & రెడ్డికాలని,తిరుపతి:9502194848,9 247799341. [T-0890850]

■ Office Staff Tirupati Branch Manager, Comp.Op,Accountant, Receptionist, Tele Caller, Co-Ordinator, Data Entry, Sal:7000-15,000. ✆ 9550439400. [T-0890849]

■ పుత్తూరు, తిరుపతి నందు పనిచేయుటకు సెక్యూరిటీ, వార్డ్ బాయ్స్, మిల్క్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు పనివారు కావలెను. సంప్రదించండి: 90324 77977. [T-3030]

■ SSC, Inter, Degree, MBA, MCA,B.Tech చదివిన వారికి ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలలో Outsourcing, MNC కంపెనీలలో Jobs చూపించబడును. Comp. Op.అటెండర్స్, సూపర్‌వైజర్స్, హాస్పిటల్స్,నర్సింగ్, హౌస్‌కీపింగ్,7093976549. [T-3031]

■ జిల్లాలోని Ltd కంపెనీలకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+భోజనం ఫ్రీ Ph: 96406 56625, 96407 05668 [G-549]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పనిచేయుటకు సూ||వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ||వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ||వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/- బోనస్ 2 వేలు రూం+బో||ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

■ Wanted Receptionist, Un Married Below 20yrs Q/F below Tenth, Timings 9.30 AM to 7.30 P.M, 6000 P/M. Central Park, Thilak Road, Tirupati, 7013450339. [T-953]

■ పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. MNM పెట్రోల్ బంక్, Opp. హోటల్ బ్లిస్, రేణి గుంట రోడ్, తిరుపతి, జీతం:7,500. ✆ 9849043718. [T-6858]

■ హోటల్‌లో తిరుపతి నందు పనిచేయుటకు ఆడపనివారు & పురుషులు హెల్పర్స్,అసిస్టెంట్స్ అర్జెంటుగా కావలెను. ✆ 9704906250, 9182023979. [T-6954]

■ Wanted Receptionist and Office in Charge.Qul:Any Degree, Sal: 8000- 10,000, Add: Earnest Office, Near Joyalukkas, Balaji Colony, Tirupati, ✆ 9966557583. [T-195]

■ జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం||లో సూపర్‌వైజర్లు, టీం లీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ||10,000 పైన OT+బోనస్ 2వేలు రూం + మీల్స్ ఫ్రీ సం|| 9703417043, 8367642170 [C-699302]

■ Tirupathiలో Master Minds విద్యాసంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June 2018. Qualification: Inter/ Degree. Two Wheelar Must. Salary: 10000/- to 12000/-+ Petrol Allowance ఇవ్వబడును. సంప్రదించండి. Cell: 89781 80843 [G-1016]

■ గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ|| వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ||వైజర్స్-52, ట్రాలి సూ||వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■ వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ||వై, జూ||అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/- వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్ర: 99488 50862, 99488 50896 [G-628]

■ తిరుపతిలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 6500, 7500, Age: 18 to 45 సం.లు. సంప్రదించండి సెల్: 9032224442. [T-3043]

■ విజయవాడ& తిరుపతి నగరంలో హోటల్ నందు బాయ్స్ కావలెను. భోజనం+వసతి ఉచితం. ఆకర్షణీయమైన జీతం. అ: 10th to డిగ్రీ. ✆ 9110540414, 9182101297. [T-6905]

■ An I.S.O Certified Company Requires Project Managers, Zonal Co-Ordinators, Dist Co-Ordinators & Service Engineers. Q: B.Tech / Any Degree. With Minimum Exp: 2,3Yrs in Any Project ✆ 91000 31033. corporate@cal-on.com [O-617570]

■ **Part / Full Time Online Computer** Jobs. Just Typing Words. Earn - 6000/- to 15500/-pm. Daily Payments. Contact : Cell : 91003 58988, Tirupati. [NA-8575]

■ మీ ఇంటి దగ్గరే ఉండి LIC మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయడానికి 10 మంది కావలెను. www.myoffertunity.in ✆ 73301 38793 [B-0220]

■ తిరుపతి, మదనపల్లి, రాయచోటి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్, బాడీగార్డ్స్ కావలెను. సంప్ర: 99593 16632, 93987 24225 [G-676339]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఎన్ఎంసీ బిల్లుపై ఆగ్రహం

- జూనియర్ డాక్టర్ల నిరసన ర్యాలీ
- ధర్నా నిర్వహించిన ఐఎంఏ నాయకులు

తిరుపతి (అలిపిరి): కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ)బిల్లుకు వ్యతిరేకంగా తిరుపతి నగరంలో నిరసనలు వెల్లువెత్తాయి. ఎస్వీ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్లు (జూడాలు) మంగళవారం ఉదయం 8 గంటలకు రుయా ఆస్పత్రి కూడలి నుంచి స్విమ్స్ ఆస్పత్రి కూడలి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ఎస్వీఎంసీ శాఖ అధ్యక్షులు లావణ్యకుమారి, ఉపాధ్యక్షులు విష్ణుభరద్వాజ్ మాట్లాడుతూ ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు చేపట్టిన ఆందోళనలో భాగంగా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఆయుష్, హోమియోపతి, యునాని, సిద్ధ వైద్యులకు బ్రిడ్జ్ కోర్సు ద్వారా అల్లోపతి వైద్యం చేసే అర్హత కల్పిస్తామని ఎన్ఎంసీ బిల్లులో పేర్కొనడం దారుణమన్నారు. ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారికి నేషనల్ లైసెన్సియట్ పరీక్ష నిర్వహిస్తామనడం సరికాదన్నారు. కొత్త బిల్లులో పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు ఎన్నైనా పెంచుకునే వీలును ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు కల్పించడం వల్ల ప్రతిభవున్న విద్యార్థులు నష్టపోతారన్నారు. ప్రైవేట్ కాలేజీల్లో 40 శాతం సీట్లు మాత్రమే ప్రభుత్వ పరిధిలో ఉంటాయని, మిగతా సీట్లకు మేనేజ్‌మెంట్ వారికి ఇష్టం వచ్చినట్లు ఫీజు పెంచుకోవచ్చని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. జూడాల సంఘం నాయకులు కీర్తిప్రియ, భానుప్రకాష్, జూడాలు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న జూడాలు


ధర్నా చేస్తున్న ఐఎంఏ నాయకులు

ప్రతిభావంతులకు అన్యాయమే

ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) నాయకులు మంగళవారం ఉదయం రుయా ఆస్పత్రి ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ నాయకులు డాక్టర్ వాసుదేవనాయుడు మాట్లాడుతూ ఎన్ఎంసీ బిల్లులో అల్లోపతి వైద్యులకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలకు ఫీజులు పెంచుకునే అవకాశం ఇవ్వడం వల్ల ప్రతిభావంత విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీహరిరావు, రామచంద్రారావు, ఏఆర్ రెడ్డి, యుగంధర్, సిపాయి సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

యూఆర్‌సీలో 11 అంశాలకు ఆమోదం

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీ యూనివర్సిటీలో మంగళవారం యూనివర్సిటీ రీసెర్చ్ కమిటీ(యూఆర్‌సీ) సమావేశం నిర్వహించారు. వీసీ దామోదరం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 20 అంశాలపై చర్చ సాగింది. 11 అంశాలకు ఆమోదం లభించింది. పొలిటికల్ సైన్స్ విభాగంలో పార్ట్ టైం పీహెచ్‌డీ చేస్తున్న ఆదిశేఖర్ రెడ్డిని ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద ఫుల్‌టైంకు మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. జియాలజీ విభాగం ప్రొఫెసర్ నాగరాజు వద్ద పీహెచ్‌డీ చేస్తున్న నవీన్‌కుమార్‌కు రీసెర్చ్ సూపర్‌వైజర్‌ను మార్చుతూ యూఆర్‌సీ ఆమోదం తెలిపింది. కంప్యూటర్ సైన్స్‌లో మహేష్‌నాయుడుకు గైడ్‌ను మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. జువాలజీలో ఎంఫిల్ పూర్తి చేసుకున్న విజయను పీహెచ్‌డీ చేసుకునేందుకు యూఆర్‌సీ అనుమతి ఇచ్చింది. పొలిటికల్ సైన్స్‌లో పరిశోధక విద్యార్థిని మాధురీలత రీసెర్చ్ సూపర్‌వైజర్ మార్పునకు అనుమతి లభించింది. గణితంలో ఎంఫిల్ పూర్తి చేసిన మస్తానయ్యకు పీహెచ్‌డీ చేసేందుకు అనుమతి లభించింది. వీటితో పాటు మరికొన్నింటికి అనుమతి ఇచ్చింది.

అవినీతికి వ్యతిరేకంగా పోరాటం

- బాసరకు రిటైర్డ్ సీఐ జయచంద్రరాజు పాదయాత్ర


పాదయాత్రలో భాగంగా నారాయణవనం చేరుకున్న జయచంద్రరాజు బృందం

నారాయణవనం / సత్యవేడు : అవినీతితో కుళ్లిపోతున్న సమాజంతో పాటు పాలించే వారికి జ్ఞానాన్ని ప్రసాదించాలని నాగలాపురం నుంచి ఆదిలాబాద్ జిల్లా బాసర వరకు పాదయాత్ర చేపట్టినట్లు సామాజిక కార్యకర్త, స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందిన సీఐ జయచంద్రరాజు పేర్కొన్నారు. మంగళవారం ఉదయంనాగలాపురంలోని వేద నారాయణస్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం నాగలాపురానికే చెందిన శ్రీనివాసులు, రమేష్‌తో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. సమాజంలో అవినీతి పెరిగిపోయిందని, రాజకీయంగాను, అధికారికంగాను అవినీతికి పాల్పడతున్న వారిలో జ్ఞానాన్ని పెంచాలని సరస్వతీ అమ్మవారిని కోరుకునేందుకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారుల్లో, రాజకీయ నాయకుల్లో మార్పు రాకుంటే న్యాయస్థానం ద్వారా అవినీతిపై న్యాయం కోసం పోరాటం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సీనియర్ జర్నలిస్టు మృతి


ఖాదర్‌బాషా (ఫైల్)

బి.కొత్తకోట: సీనియర్ జర్నలిస్టు, బి.కొత్తకోటకు చెందిన షేక్ ఖాదర్ బాషా (57) సోమవారం రాత్రి బెంగళూరులో ఆకస్మికంగా మృతిచెందారు. సుమారు ముప్పై ఏళ్ల నుంచి పైగా జర్నలిస్టుగా ఉన్న బాషా ఉదయం, ఆంధ్రప్రభ, వార్త దినపత్రికల్లో పనిచేశారు. ఏడు నెలల క్రితం బెంగళూరుకు కాపురం మార్చిన ఆయన సాక్షి దినపత్రిక వైట్‌ఫీల్డ్ ప్రాంతానికి విలేకరిగా పనిచేస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటాక ఒంటిగంట సమయంలో గుండెనొప్పిగా ఉందని కుటుంబీకులకు చెప్పి మంచినీరు తాగారు. కొన్ని నిముషాలకే కుప్పకూలిపోయారు. అక్కడి వైదేహి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు పేర్కొన్నారు. మృతదేహాన్ని మంగళవారం ఉదయం బి.కొత్తకోటకు తీసుకొచ్చారు. సాయంత్రం 5గంటలకు అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

జెండా పీకితేనే... పింఛన్లు

- వైఎస్సార్‌సీపీ జెండా తొలగించాల్సిందే
- టీడీపీ నాయకుల హుకుం
- ఎంపీడీఓపై ఎమ్మెల్యే రోజా సీరియస్

పుత్తూరు: అధికార పార్టీ నాయకులు బరితెగిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ వైపు చూస్తే చాలు శారీరకంగా, ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తూ రాక్షసానందం పొందుతున్నారు. గత నెలలో నగరి ఎమ్మెల్యే ఆర్‌కే రోజా తొరూరు పంచాయతీలో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆనంబట్టులో ఇంటింటికీ వైఎస్సార్ కుటుంబం నిర్వహించి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. గ్రామం మొత్తం ఆమెకు బ్రహ్మరథం పట్టడాన్ని స్థానిక టీడీపీ నాయకులు జీర్ణించుకోలేకపోయారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను పీకేయడంతో పాటు, ఇంటింటికీ అతికించిన వైఎస్సార్‌సీపీ స్టిక్కర్లను తొలగించాల్సిందేనని..లేదంటే అంతవరకు పింఛన్ల పంపిణీని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఎమ్మెల్యే ఆర్‌కే రోజా నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి హాజరయ్యారనే అక్కసుతో ఇద్దరు సంఘమిత్రలను పింఛన్ల పంపిణీ విధుల నుంచి తొలగించారు.


ఎంపీడీఓను ఫోన్లో నిలదీస్తున్న ఎమ్మెల్యే రోజా

ఎంపీడీఓపె రోజా సీరియస్..

దీనిపై ఎమ్మెల్యే రోజా మంగళవారం ఎంపీడీఓ నిర్మలాదేవికి ఫోన్‌చేసి విషయాన్ని ప్రస్తావించారు. ఎంపీడీఓ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. తమవారిని ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోనని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అనంతరం ఎంపీడీఓ నేరుగా వచ్చి ఎమ్మెల్యేకు సమాధానమిచ్చే ప్రయత్నం చేశారు. అందుకు ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్లుగా రాని ఫిర్యాదులు ఇప్పుడు ఎలా వచ్చాయని నిలదీశారు. విచారణకు తొరూరుకు వచ్చేందుకు సిద్ధమేనా ? అని నిలదీయగా ఎంపీడీఓ నీళ్లు నమిలారు. తొలగించిన సంఘమిత్రలను తిరిగి విధుల్లోకి తీసుకోకుంటే ఎంపీడీఓగా మీపై వచ్చిన ఆరోపణలపై నేరుగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందన్నారు.

అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ నిరసన

- కుప్పంలో ర్యాలీ నిర్వహించిన నాయకులు


ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

కుప్పం: వైఎస్సార్‌సీపీ నేతలపై పోలీసులు అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త చంద్రమౌళి ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ రింగ్ రోడ్డు బాధితులకు నష్టపరిహారం చెల్లించి, రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రశ్నించినందుకు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడు రంగయ్యపై అక్రమ కేసు బనాయించడం దారుణమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులపై 36 అక్రమ కేసులు బనాయించారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ అక్రమ కేసులు బనాయించినా స్వచ్ఛందంగా లొంగిపోతామని, పోలీసులు అరెస్టు చేసుకుని కక్ష సాధించుకోవచ్చని తెలిపారు. అనంతరం స్వచ్ఛందంగా అరెస్టు కోరుతూ వైఎస్సార్‌సీపీ నేత రంగయ్య పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అయితే జన్మభూమి సభలకు పోలీసు యంత్రాంగం బందోబస్తు వెళ్లిందని, స్టేషన్‌లో ఎవరూ లేరని సిబ్బంది సమాధానం ఇచ్చారు. దీంతో పోలీస్ స్టేషన్ ఎదుట వైఎస్సార్‌సీపీ నేతలు ఆందోళన నిర్వహించారు.

జగన్‌కు ఘనంగా స్వాగతం పలుకుదాం

- ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యే చెవిరెడ్డి, కో- ఆర్డినేటర్ తలశిల రఘురాం
- ఎవరికి ఇబ్బందులు లేకుండా చర్యలు

పాకాల: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల ఏడో తేదీ పాకాల మండలంలో నిర్వహించే పాదయాత్రకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాదయాత్ర జరిగే రహదారిని పరిశీలించేందుకు మంగళవారం పాదయాత్ర కో–ఆర్డినేటర్ తలశిల రఘురాం మండలానికి విచ్చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శాలువాకప్పి, పుష్పగుచ్ఛంతో ఘనస్వాగతం పలికారు. వారిద్దరూ మండలంలోని నాయకులతో కలసి పాదయాత్ర జరిగే రహదారిని పరిశీలించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నాయకులకు సూచనలు చేశారు. సభ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. మండలంలో పది పుట్టబైలు గ్రామం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని, జగన్‌మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలుకుదామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.


ద్విచక్రవాహనంలో తిరుగుతూ పాదయాత్ర రహదారులను పరిశీలిస్తున్న చెవిరెడ్డి, తలశిల రఘురాం

ఉత్తమ మహిళా హెచ్‌ఎంగా శ్రీదేవి


శ్రీదేవి

బి.కొత్తకోట: రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలి అవార్డుకు బి.కొత్తకోట మండలంలోని గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఎంపికయ్యారు. సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో రాష్ర స్థాయిలో అందజేస్తున్న సావిత్రిబాయి పూలే అవార్డులకు మహిళా ప్రధానోపాధ్యాయులను ఎంపిక చేయగా, అందులో మన జిల్లా నుంచి శ్రీదేవిని ఎంపికయ్యారు. బుధవారం విశాఖపట్నంలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆమె అవార్డు అందుకుంటారు.

సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)ను రద్దు చేయాలన్న ఉద్యోగుల కోరిక పై విపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. అధికారంలో వచ్చిన వారంలోపే సీపీఎస్ రద్దు చేస్తామని వైఎస్సార్‌సీపీ అధినేత ప్రకటించారు. దీనిపై ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రస్తుతమున్న విధానంతో బతుకు బుగ్గిపాలవుతోందని తమ ఆవేదనను సాక్షికి తెలిపారు. - చిత్తూరు ఎడ్యుకేషన్/కార్పొరేషన్

సీపీఎస్‌తో బతుకు బుగ్గిపాలు





జగన్ హామీ కొండంత ధైర్యం



జగన్ ఇచ్చిన హామీ కొండంత ధైర్యం నింపుతోంది. సీపీఎస్‌ను రద్దు చేస్తానని భరోసా ఇచ్చినందుకు సంతోషంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగం లో చేరితే మా కుటుంబానికి భద్రత ఉంటుందనుకున్నాం, కానీ సీపీఎస్ వల్ల ఆ అవకాశం లేకుండా పోయింది. ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం కనికరం చూపకపోవడం చాలా అన్యాయం.

– సమీర్ (సీపీఎస్ యూనియన్, జిల్లా అధ్యక్షుడు)

మా కుటుంబానికి భరోసా ఎవరు



సీపీఎస్ విధానం వల్ల మా కుటుంబానికి భరోసా లేకుండా పోయింది. అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం ఏమీ చేయలేకపోవడం దారుణం. ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే మొట్టమొదట సీపీఎస్‌ను రద్దు చేస్తానని హామీ ఇవ్వడం ఆనందంగా ఉంది.

– దేవానంద్, సీపీఎస్ యూనియన్, ప్రధాన కార్యదర్శి

సీపీఎస్ వల్ల భద్రత కరువు



ఉద్యోగాన్నే నమ్ముకుని సర్వీసు పూర్తి చేసే వారందరికీ భద్రత లేకుండా ఉండడం వల్ల చాలా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. అకాల మరణం చెందిన ఉద్యోగుల కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఫించన్ రాకపోవడం వల్ల చాలా మంది అన్యాయానికి గురవుతున్నారు.

–నరసింహులు, ఉద్యోగి

నియోజకవర్గంలోని సీపీఎస్ బాధితులు	4700 మంది
విద్యాశాఖలో	2700
పోలీసుశాఖలో	900
రెవెన్యూలో	700
మిగిలిన శాఖలోని ఉద్యోగులు	400

పింఛన్ ఉద్యోగి హక్కు



పదవీ విరమణ అనంతరం పింఛన్ రాకపోతే ప్రై వేటు, ప్రభుత్వానికి తేడా ఏముంది. ప్రభుత్వ ఉద్యోగికి పింఛన్ హక్కుగా ఇవ్వాలి. కేవలం ఐదు సంవత్సరాలు పాలించే ప్రజా ప్రతినిధులకు పింఛన్ ఇస్తున్నారు. కానీ 30 సంవత్సరాలు పనిచేసే ఉద్యోగికి ఎందుకు ఇవ్వడం లేదు. జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల పరంగా ఇప్పటి వరకు 35 మంది సీపీఎస్ ఉద్యోగులు మరణిస్తే వారి కుటుంబాల్లో వారికి ఉద్యోగాల కల్పనలో ఎటువంటి చర్యలు లేవు. *– చరణ్, సీటీఎస్జీఓ డివిజన్ ప్రధాన కార్యదర్శి*

పాతపెన్షన్ పద్ధతిని అమలు చేయాలి



కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. కొద్ది సంవత్సరాలు పనిచేసే రాజకీయ నాయకులకిచ్చే గౌరవం ఉద్యోగులకు ఇవ్వకపోవడం బాధాకరం. సీపీఎస్ రద్దు కోసం ప్రతి ఒక్క ఉద్యోగి పోరాడాల్సి అవసరం ఉంది. రద్దు చేసే అధికారం మా చేతిలో లేదు అని సీఎం చెప్పడం సరైన పద్ధతి కాదు.

– లోకేష్, నగర అధ్యక్షుడు.

తమిళనాడు తరహాలో రద్దు చేయాలి



ప్రభుత్వ ఉద్యోగమంటేనే భద్రతకు ప్రాధాన్యం ఉంటుంది. కానీ సీపీఎస్ పరిధిలో వచ్చే ఉద్యోగులకు కనీస భద్రత కూడా లేదు. 30 ఏళ్లుగా పనిచేసి పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులకు పింఛన్ రాకపోతే మనుగడ కష్టం. తమిళనాడులో ఇటీవల సీపీఎస్ విధానాన్ని రద్దు చేశారు. మనరాష్ట్రంలో సీపీఎస్ రద్దు కోసం ఏళ్ల తరబడి పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం కరుణించకపోవడం దారుణం. సీపీఎస్ రద్దు కోసం తనవంతు కృషి చేస్తానని ప్రతిపక్షనేత జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇవ్వడం సీపీఎస్ బాధితుల్లో ధైర్యాన్ని నింపింది.

– మూర్తి, సీనియర్ అసిస్టెంట్ ఆర్‌డబ్ల్యూఎస్

వందశాతం పన్ను వసూళ్లే ధ్యేయం



సుబ్బారెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: వందశాతం పన్ను వసూళ్లపై దృష్టి పెట్టినట్లు వాణిజ్య పన్నులశాఖ ఏసీ–1 సుబ్బారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. బిల్లు లేకుండా వ్యాపారం చేసే వారి పై నిఘా పెట్టినట్లు చెప్పారు. డివిజన్ పరిధిలో మొత్తం 1792 మంది జీఎస్టీ డీలర్లు ఉన్నరన్నారు. డెకాయ్ ఆపరేషన్ ద్వారా ఇప్పటి వరకు 52 కేసులు నమోదు చేశామని అపరాధ రుసుంగా రూ.7.94 లక్షలు వసూలు చేశామన్నారు. పన్నులు చెల్లించకుండా పట్టుబడిన సరుకులను వేలం వేయగా రూ.5.76 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. వార్షిక వ్యాపారం రూ.20 లక్షలు దాటితే జీఎస్టీ కింద నమోదు చేసుకోవాలని వివరించారు.

మొండిబకాయిల వసూలు: మొండి బకాయిల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఏసీ–2 పద్మావతి తెలిపారు. పాత బకాయిల చెల్లించని వారి లిస్ట్ తయారు చేశామని వారి పై ఆర్‌ఆర్ యాక్ట్ ప్రయోగించి పన్నులు వసూలు చేస్తామని స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలో 2,900 మంది జీఎస్టీ డీలర్లు ఉన్నారన్నారు. డెకాయ్ ఆపరేషన్ ద్వారా 83 కేసులు నమోదు చేయగా అపరాధరుసుంగా రూ.13 లక్షలు వసూలు చేశామన్నారు. వాహనాల తనిఖీ ద్వారా పన్నులు చెల్లించకుండా సరఫరా చేస్తున్న డీలర్లకు విధించిన జరిమానా ద్వారా రూ.3.50 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. ప్రతి డీలరు తప్పనిసరిగా జీఎస్టీ నేమ్‌బోర్డు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఏబీ బర్ధన్‌కు ఘన నివాళి

చిత్తూరు కార్పొరేషన్: సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు ఘన నివాళులు అర్పించారు. లెనినిజం సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని నాయకులు తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం ఉద్యమించాలన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బర్ధన్ సేవలు మరువలేనిదన్నారు. సీపీఐ నగర కార్యదర్శి నాగరాజన్, నాయకులు బాలాజీ రావ్, విజయ్‌కుమార్, కుమారి పాల్గొన్నారు.

సమ్మేటివ్ పరీక్షల జవాబు పత్రాల తరలింపు

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలో ఇటీవల జరిగిన సమ్మెటివ్ పరీక్షల ఓఎంఆర్ జవాబు పత్రాలను మంగళవారం ప్రత్యేక వాహనంలో పకడ్బందీగా అమరావతికి తరలించినట్లు విద్యాశాఖ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నిరంజన్‌కుమార్ తెలిపారు. 8,9 పరీక్షల జవాబుపత్రాలను స్కానింగ్ కోసం పంపినట్లు పేర్కొన్నారు.

గౌస్‌బాషాకు జేఎంసీ నివాళి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జేఎంసీ తదితరులు

చిత్తూరు రూరల్: బీఎన్‌ఆర్‌పేటకి చెందిన మాజీ వైఎస్ సర్పంచ్ గౌష్‌బాషా (60) మంగళవారం ఉదయం మృతి చెందారు. మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చితూరు పార్లమెంటరీ అధ్యక్షులు జంగాపల్లి శ్రీనివాసులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అంతరం మృతేదేహానికి నివాళులర్పించారు. జేఎంసీ వెంట మండల అధ్యక్షుడు త్యాగరాజులు, నాయకులు భాస్కర్‌నాయుడు, దిలీప్‌కుమార్, ధర్మారెడ్డి, రంజన్, రాబర్ట్, రాజా, ప్రభాకర్, తరుణ్ ఉన్నారు.

ఎస్సీలకు వాహనాలు మంజూరు

- విలేకర్లతో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనకనరసారెడ్డి

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలో నిరుద్యోగులైన ఎస్సీ అభ్యర్థులకు రూ. 35 లక్షలు విలువ చేసే జాబ్ క్యాట్ (రోడ్డు మరమ్మతులకు ఉపయోగించే) వాహనాలను మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనకనరసారెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ సఫాయి కర్మచారీలకు కూడా పారిశుద్ధ్య వాహనాలను మంజూరు చేస్తామన్నారు. జాబ్‌క్యాట్ వాహనాలకు ఇంజినీరింగ్, తత్సమాన కోర్సు పూర్తి చేసిన వారు అర్హులన్నారు. గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు చెత్త తరలింపు కోసం వాహనాలను ఇవ్వనున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీలకు ట్రాక్టర్లు, గుర్తించిన మైనర్ పంచాయతీలకు ఎలక్ట్రానిక్ వాహనాలకు ఇస్తామన్నారు. జాబ్‌క్యాట్ వాహనాలకు దరఖాస్తు చేసుకునే వారు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్, కుల ధ్రువీకరణ, డ్రైవింగ్ లైసెన్స్ (ఒరిజినల్), రెండు సెట్లు జెరాక్స్ కాపీలు, సఫాయి కర్మచారీ వాహనాలకు దరఖాస్తు చేసేవారు విద్యార్హత, కులధ్రువీకరణ, ఆధార్ కార్డులు అందజేయాలన్నారు. ఈనెల 5 వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

నేషనల్ గ్రీన్‌కోర్ క్యాలెండర్ ఆవిష్కరణ



గ్రీన్‌కోర్ క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న ఏడీ, అసిస్టెంట్ కమిషనర్‌లు

చిత్తూరు ఎడ్యుకేషన్: డీఈఓ కార్యాలయంలో నేషనల్ గ్రీన్‌కోర్ క్యాలెండర్ లను ఆ శాఖ ఏడీ–2 ప్రమీళ, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ నిరంజన్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం సంస్థ జిల్లా కో– ఆర్డినేటర్ నీలకంఠయ్య మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ గ్రీన్ కోర్ సభ్యత్వం ఉన్న 250 పాఠశాలలకు వాటిని అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్‌కోర్ చిత్తూరు డివిజన్ నోడల్ ఆఫీసర్ నరోత్తమ రెడ్డి, సర్వశిక్షా అభియాన్ అసిస్టెంట్ ఏఎంఓ లోకనాథం, ఉమ్మడి పరీక్షల విభాగం అసెస్‌మెంట్ సభ్యులు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్లాస్ సర్వే పరీక్షలు వాయిదా

చిత్తూరు ఎడ్యుకేషన్ : ఈ నెల 5వ తేదీ నుంచి 8 వరకు జరగాల్సిన స్లాస్ (స్టేట్‌లెవల్ అచీవ్‌మెంట్ సర్వే) పరీక్షలను అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు తెలిపారు. మంగళవారం ఈమేరకు ఉత్తర్వులను విడుదల చేశారు. తదుపరి తేదీలను త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు.

చిత్తూరులో వలిమార్ మట్ స్వామీజీ



ఎమ్మెల్యే నివాసంలో స్వామిజీ

చిత్తూరు రూరల్: కర్ణాటక రాష్ట్రం ఉడిపి నగరంలోని వలిమార్ మట్ స్వామీజీ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పూజలు స్వామి చేపట్టి సత్యప్రభకు ఆయన ఆశ్వీరచనలు అందజేశారు. టీడీపీ నాయకురాలు వైవీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర		తెలుగు/తమిళం
ఎంఎస్‌ఆర్	:	ఎంసీఏ
చాణుక్య	:	ప్రాజెక్టు – 2 (ఇ)
విజయలక్ష్మి	:	జూమంజీ – 2
దేవి	:	ఒక్క క్షణం
రాఘవ	:	2 కంట్రీస్
ఆనంద	:	వేలక్కారన్ (త)
గురునాథ	:	హలో
వెంకటేశ్వర	:	సక్కపోడు రాజా (త)

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

$\Delta PQB \sim \Delta CDB$ అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

$\Delta PQD \sim \Delta ABD$

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= $4x-3$, AE=$8x-7$, BD= $3x-1$, CE= $5x-3$ అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.




5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)

'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'



లంబకోణ త్రిభుజం ΔABCలో


$\angle B = 90^0$ అయితే..

$(AC)^2 = (AB)^2+(BC)^2$

మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

$\therefore$ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

($\because$ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

$\therefore AB = 13$ సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. ($\because 13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,

AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం $= \frac{1}{2}$ భూమి × ఎత్తు

$= \frac{1}{2} \times BC \times AC = \frac{1}{2} \times 5 \times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం $= \frac{1}{2}$ భూమి×ఎత్తు

$= \frac{1}{2} \times AB \times CD = \frac{1}{2} \times 13 \times p$


$\Rightarrow \frac{1}{2} \times 13 \times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి


i) pc= ab,

ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. $2\sqrt{a}$ సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



డీఎస్సీ ఇంగ్లిష్ ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.

Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.

Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.


Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





ఓం త్రయంబకం యజామహే..




నటరాజస్వామికి విభూదితో అభిషేకం, ఉత్సవమూర్తులకు హారతి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఆరుద్ర నక్షత్ర ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుష్యమాసం స్వామివారి జన్మ నక్షత్రం ఆరుద్రతోపాటు అమ్మవారి రజస్వల అయిన రోజు కావడంతో ఈ ఉత్సవానికి ఎంతో విశిష్టత ఉంది. మొదట అమ్మవారికి ఆ తర్వాత స్వామి వారికి శాస్త్రోక్తంగా వేడినీళ్లతో అభిషేకం చేశారు. శివకామసుందరి సమేత నటరాజస్వామి ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, గంధం, విభూది, తేనె, కొబ్బరినీరు, పన్నీరుతో సంప్రదాయబద్ధంగా అభిషేకించి సుందరంగా అలంకరించారు. అనంతరం దీపారాధన చేసి నైవేద్యం సమర్పించారు. ఉద్ది పిండితో తయారుచేసిన శివలింగాన్ని స్వామివారి గర్భాలయంలో ఉంచారు. భక్తులు ఈ శివలింగాన్ని కూడా ప్రత్యేకంగా దర్శించుకున్నారు. నటరాజస్వామి ఉత్సవమూర్తిని పట్టణంలో వేడుకగా ఊరేగించారు. రాత్రి ఆలయంలో ఆరికట్ల ఉత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. కాల్చినమట్టి కుండలను పూజారులు,అర్చకులు నృత్యాలు చేస్తూ ఆలయం నుంచి నుంచి తీసుకొచ్చి చొక్కాణి మండపం వద్ద పగలగొట్టారు. కార్యక్రమాలు ఈఓ భ్రమరాంబ పర్యవేక్షణలో జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఐదు గంటలు దర్శనం నిలిపివేత

ఆరుద్ర ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు స్వామి,అమ్మవార్ల ప్రధాన సన్నిధి దర్శనాలను రద్దు చేశారు.

సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో

బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ

సాక్షి మైత్రి మహిళ

సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ నుంచి ఫిబ్రవరి ఐదు వరకు నెల రోజుల పాటు మహిళలకు బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. ఆసక్తి ఉన్న మహిళలు వెంటనే పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి మైత్రీ మహిళ సర్టిఫికెట్ అందజేస్తారు.

శిక్షణ ఇచ్చే అంశాలు..

థ్రెడ్డింగ్, వాక్సింగ్, అడ్వాన్స్ మేనిక్యూర్, అడ్వాన్స్ పెడిక్యూర్, బాడీ బ్లీచింగ్, ఫేస్ ప్యాక్స్, ఫేషియల్స్, హెయిర్ కట్స్, హెయిర్ స్టైల్, హెన్నా అప్లికేషన్, డై అప్లికేషన్, మేకప్స్, మెహిందీ డిజైన్స్, నెయిల్ ఆర్ట్, శారీ డ్రాపింగ్, హెయిర్ స్పా, డార్క్ సర్కిల్స్(కళ్ల కింద), హెడ్ అండ్ బాడీ మసాజ్, పింపుల్ ట్రీట్ మెంట్, టెంపరరీ హెయిర్ స్ట్రెంగ్తనింగ్, హెయిర్ కటింగ్.

శిక్షణ తేదీలు	: 04-01-2018 నుంచి 05-02-18 వరకు ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు
రిజిస్ట్రేషన్ తేదీలు	: 03-01-2018 నుంచి.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 వరకు
ఫీజు	: రూ.2000
రిజిస్ట్రేషన్లు, శిక్షణ స్థలం	: అనంగా బ్యూటీ పార్లర్, 19-12-274, ఆర్చి రోడ్డు, సిండికేట్ బ్యాంకు దాటిన తర్వాత, బైరాగిపట్టెడ, తిరుపతి
వివరాలకు	: 9553454335/ 9666697219 నంబర్లను సంప్రదించవచ్చు



సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని కర్ణాటక ఉడిపి పాలిమర్‌మఠం పీఠాధిపతి విద్యాధీశ తీర్థులు మంగళవారం దర్శించుకున్నారు. ఈఓ అనిల్‌కుమార్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు.

ఘనంగా అష్టోత్తర శత కలశాభిషేకం

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామస్వామి ఆలయంలో మంగళవారం అష్టోత్తర శతకలశాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని ముఖ మండపంలో ఉదయం 9 గంటలకు అమ్మవారు, స్వామివార్ల ఉత్సవమూర్తులకు 108 కలశాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి ఉత్సవమూర్తులను ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. అక్కడి నుంచి శ్రీరామచంద్ర పుష్కరిణికి వేంచేపు చేసి వేడుకగా ఆస్థానం నిర్వహించి, పుష్కరిణి హారతి సమర్పించారు. కార్యక్రమంలో టీటీడీ స్థానిక ఆలయాల డెప్యూటీ ఈఓ ఝాన్సీరాణి, సూపరింటెండెంట్ మునికృష్ణారెడ్డి, దేవాలయ ఇన్‌స్పెక్టర్ శేషారెడ్డి, ఆలయ అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు కల్యాణోత్సవం..

కోదండరామస్వామి వారి ఆలయంలో బుధవారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. రామచంద్రమూర్తి జన్మించిన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం 11 గంటలకు కల్యాణోత్సవం జరగనుంది. గృహస్తులు రూ.500 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు.

నేడు శ్రీవారి ప్రణయ కలహోత్సవం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం ప్రణయ కలహోత్సవం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు బంగారు పల్లకిపై వేర్వేరుగా వైభవోత్సవ మండపం నుంచి ఊరేగింపుగా బయలుదేరి వరాహస్వామి ఆలయం చెంత ఒకరుకొకరు ఎదురేగుతారు. ఇక్కడ అర్చకులు స్వామి, అమ్మవార్ల తరపున వేర్వేరుగా ఆళ్వారు దివ్యప్రబంధంలోని పాశురాలను స్తుతిస్తారు. అమ్మవార్లు స్వామి వారిని నిందాస్తుతి చేసిన అనంతరం ఒకరిపై ఒకరు పూలబంతులు విసరడం, స్వామి వారు పుష్పఘాతం నుంచి తప్పించుకోవడం వంటి సన్నివేశాలతో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో వసంతోత్సవ సేవను టీటీడీ రద్దు చేసింది.





సామవేదాన్ని విద్యార్థులకు బోధిస్తున్న దృశ్యం

పొంగల్ కోసం.. జంగిల్‌కు

- శేషాచలం అడవుల్లోకి భారీగా ప్రవేశిస్తున్న తమిళ స్మగ్లర్లు
- సంక్రాంతి పండుగ ఖర్చు కోసం అడవిలోకి వెళ్తున్న వైనం
- ఆటకట్టిస్తున్న టాస్క్‌ఫోర్స్



తిరుపతి సిటీ: తమిళనాడులో అన్ని పండుగలలో కెల్లా పొంగల్ (సంక్రాంతి)ను ఘనంగా జరుపుకుంటారు. పెద్దపండుగగా భావించే ఈ పర్వదినాన చిన్నాపెద్దలు కలిసి ఎంతో ఉత్సాహంగా గడుపుతారు. పొంగల్ సమీపిస్తున్న నేపథ్యంలో తమిళనాడుకు చెందిన స్మగ్లర్లు ఎర్రచందనం దుంగలను విక్రయించి వచ్చే ఆదాయంతో పండుగను బాగా జరుపుకోవచ్చనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున శేషాచలంలోకి ప్రవేశిస్తున్నారు. ఈ సీజన్‌లో ఎక్కువగా తమిళనాడు మలయాలి గిరిజన తెగకు చెందిన 80 వేల కుటుంబాలు ఎర్రచందనం అక్రమ రవాణా కోసం అడవుల బాట పట్టినట్లు సమాచారం.

కూంబింగ్ ఉండదనే భావనతో..

వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, నూతన సంవత్సరం జనవరి ఒకటవతేదిన తిరుమలకు వీవీఐపీలు, వీఐపీల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కూంబింగ్‌కు రారని, వీఐపీల

▶ మిగతా II లో

వేదం.. అణువణువున నాదం

'వేదానాం సామవేదోస్మి'.. శ్రీమన్నారాయణుని యొక్క ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాసలే వేదాలు. ఇందులో మూడవది సామవేదం. భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్ముడు వేదాలలో సామవేదాన్ని నేనే అని స్పష్టం చేశారు. అందువల్ల ఈ సామవేదాన్ని వేదాలన్నింటిలో గొప్ప వేదంగా పేర్కొంటారు. సంగీతానికి మూలం ఈ సామవేదం. సామవేదం అనగా సాచ అమః.. సా అంటే రుక్, అమః అంటే స్వరమని అర్థం. రుక్ స్వరం సమ్మేళనమే సామవేదంగా చెప్పబడుతోంది.

తిరుపతి అన్నమయ్య సర్కిల్: సామవేద సారాన్ని ప్రపంచ వ్యాప్తం చేయడమే లక్ష్యంగా వేదిక్ వర్సిటీలో పలు అధ్యయన కోర్సులు నిర్వహిస్తున్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో రాష్ట్రం నుంచే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల విద్యార్థులకు సామవేద తత్వాన్ని బోధిస్తున్నారు. సామవేదంలోని మంత్రాలను రెండు భాగాలుగా విశదీకరించారు. ఒకటి పద్యమయం (రుక్), రెండవది గానం. ఇందులో పద్యమయంగా 1875 మంత్రాలు ఉన్నాయి. గానంగా 2722 మంత్రాలు ఉన్నాయి. సామవేదంలో మొత్తం వెయ్యి శాఖలు ఉన్నాయి. సహస్త్ర, వర్త్మ సామవేదహః అని పతంజలి మహాభాష్యంలో పేర్కొన్నారు. వెయ్యి శాఖలలో ప్రస్తుతం మనకు రాణాయని, కౌథుమి, జైమిని అనే మూడు శాఖలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. 997 శాఖలు లుప్తమయ్యాయి. రాణాయని, కౌథుమి శాఖలు దక్షిణభారత దేశంలోను, జైమినిశాఖ ఉత్తర భారతదేశంలో ప్రాచుర్యంలో ఉన్నాయి. జైమినిశాఖలో 1693 మంత్రాలు, రుక్‌లుగాను, గానములుగా 3691 మంత్రాలు లభ్యమవుతున్నాయి.

సంగీత జనని సామవేదం

సంగీతంలోని సప్తస్వరాలు సామవేదం నుంచి ఆవిర్భవించినవే. సామగానంలో 7 స్వరాలు, 3 గ్రామాలు, 21 మూర్ఛనాలు, 49 తానాలు కలసి ఉన్న స్వరమండలం చెప్పబడింది. సప్త స్వరాలలో చెప్పిన షడ్జ స్వరంతో దేవతలు, రుషభస్వరముతో రుషులు, గాంధారస్వరంతో పిత్రుదేవతలు, మధ్యమ స్వరంతో

▶ మిగతా II లో

అత్యున్నతస్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం

వేద విశ్వవిద్యాలయంలో సామవేద విభాగాభివృద్ధికి కృషి చేస్తున్నాం. 36 మంది విద్యార్థులకు ఒక శాశ్వత, నలుగురు అతిథి అధ్యాపకులతో బోధన కొనసాగుతోంది. గురుకుల స్థాయి నుంచే సామవేదాన్ని పటిష్టం చేసే దిశగా వర్సిటీ అడుగులు వేస్తోంది. సామవేదాన్ని దేశంలోనే అత్యున్నతస్థాయికి తీసుకెళ్లి అందరికీ అందుబాటులోకి తేవాలనేదే మా ఉద్దేశం.

– డాక్టర్ గిరిజాప్రసాద్‌షడంగి, సామవేద అధ్యాపకులు

ప్రాథమిక స్థాయి నుంచే సామవేద విద్య



ప్రస్తుతం వేద విశ్వవిద్యాలయంలో సామవేద విభాగం రాణాయని, కౌథుమి శాఖలలో చాలా పటిష్టంగా బోధన జరుగుతోంది. రానున్న రోజులలో జైమిని శాఖను కూడా బోధించే ప్రక్రియను ప్రారంభిస్తాం. ప్రాథమిక విద్యలో సామవేదాన్ని 2018–19లో తరగతులు ప్రారంభిస్తాం. దీని ద్వారా ఇక్కడ అధ్యయనం చేసే విద్యార్థులు సమగ్ర సామవేద అధ్యయనం, లక్ష్యాణాంతం పూర్తి చేసి పరిపూర్ణ సామవేద విద్యార్థిగా తీర్చిదిద్దుతాం.

– వేదిక్ వర్సిటీ వీసీ పోలా భాస్కర్

అలరించిన కచేరీ



తిరుమల శ్రీవారి ఆలయ నాదనీరాజనం వేదికపై మంగళవారం నాదస్వర కచేరి భక్తులను అలరించింది. కంచికి చెందిన డి.సెల్వరత్నం బృందం కచేరి నిర్వహించారు. పలువురు వాగ్గేయకారులు రచించిన భక్తి సంకీర్తనల్ని వారు తమ నాదస్వరాలపై పలికించారు. ఈ సందర్భంగా కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు. -సాక్షి, తిరుమల

ఐదు గంటల్లో శ్రీవారి దర్శనం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. సాయంత్రం 6 గంటల వరకు 46,968 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి 15 కంపార్ట్‌మెంట్లు నిండి నారాయణగిరి క్యూలైన్లో ఉన్న సర్వదర్శనం భక్తులకు 5 గంటల తర్వాత స్వామి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా లేవు. శ్రీవారి హుండీ కానుకలు రూ. 3.04 కోట్లు లభించాయి. -సాక్షి, తిరుమల

16న పార్వేట ఉత్సవం

- పురందరదాస ఆరాధనోత్సవాలు కూడా
- ఆర్జిత సేవలు రద్దు

సాక్షి, తిరుమల: తిరుమలలో ఈ నెల 16న పార్వేట ఉత్సవం జరగనుంది. అదేరోజున గోదాపరిణయోత్సవం విశేషంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఒంటి గంటకు మలయప్ప స్వామివారు, కృష్ణస్వామివారు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ ఆస్థానం, పార్వేట కార్యక్రమాలు నిర్వహిస్తారు.

పురందరదాస ఆరాధనోత్సవం: ప్రముఖ కన్నడ సంగీత పదకవితా పితామహుడు పురందరదాస ఆరాధన మహోత్సవాన్ని 16న తిరుమలలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 6 గంటలకు నారాయణగిరి ఉద్యానవనాలకు శ్రీవారి ఆలయం నుంచి శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. ఇందులో ప్రముఖ కళాకారులు పాల్గొని పురందరదాస కీర్తనలను గానం చేస్తారు. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తారు.

ఆర్జిత సేవలు రద్దు: ఈ ఉత్సవాల కారణంగా 6న శ్రీవారి ఆలయంలో నిర్వహించే తోమాలసేవ, అర్చన, అష్టదళపాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

నగర ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షుడిగా ప్రసాద్

తిరుపతి గాంధీరోడ్డు : బీజేపీ అనుసంధాన సంస్థ ఓబీసీ మోర్చా నగర ఉపాధ్యక్షుడిగా కె.ప్రసాద్‌ను నియమిస్తూ నగర అధ్యక్షుడు సుబ్బుయాదవ్ నియామక పత్రాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాలను ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ చేతుల మీదుగా అందజేశారు. సురేంద్ర బాబు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.



చంద్రన్న కానుకల పంపిణీ

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అర్హులైన వారికి చంద్రన్న సంక్రాంతి కానుకలను తిరుపతి నగరంలో పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పలు రేషన్‌షాపుల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. జూపార్క్ డైరెక్టర్ ఊట్ల సురేంద్ర నాయుడు, సంపూర్ణ, ధనంజయ్, మునిరత్నం నాయుడు, రాణెమ్మ, మునిరత్నం, సుందరి పంపిణీల్లో పాల్గొన్నారు. -తిరుపతి తుడా

శ్రీ కోదండరామాలయంలో విశేష ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఈనెల విశేష ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 6, 13, 20వ తేదీల్లో (శనివారం) ఉదయం 6 గంటలకు సీతారామలక్ష్మణుల మూలవర్ల అభిషేకం, సాయంత్రం 6 గంటలకు స్వామి, అమ్మవారిని తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు చేపడతారు. అనంతరం ఆలయంలో ఊంజల్ సేవ నిర్వహిస్తారు. భక్తులు రూ. 200 చెల్లించి మూలవర్ల అభిషేకంలో పాల్గొనవచ్చు. అలాగే ఈనెల 16న అవామస్య సందర్భంగా ఉదయం 6.30 గంటలకు సహస్రకలశాభిషేకం నిర్వహిస్తారు. రూ.500 చెల్లించి భక్తులు ఈ సేవలో పాల్గొనవచ్చు. అలాగే, రాత్రి 7 గంటలకు హనుమంత వాహనంపై స్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు.

శ్రీవారి ట్రస్టులకు రూ.20.62 లక్షల విరాళం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ట్రస్టులకు మంగళవారం రూ.20.62 లక్షలు విరాళంగా అందింది. ఇందులో నిత్యాన్నప్రసాదం ట్రస్టుకు రూ.10.62 లక్షలు, స్విమ్స్ ట్రస్టుకు రూ.10 లక్షలు దాతలు అందించారు. భక్తులు డీడీలను స్థానిక దాతల విభాగంలో టీటీడీ అధికారులకు అందజేశారు.

పొంగల్ కోసం.. జంగిల్‌కు

▶ Iవ పేజీ తరువాయి

సెక్యూరిటీ, భద్రత విధుల్లో ఉంటారని స్మగ్లర్లు భావిస్తుంటారు. అలాగే, అడవుల్లో దట్టమైన పొగమంచు, చలి తీవ్రత అధికంగా ఉండడంతో కూంబింగ్‌కు రాలేరని అంచనా వేసుకుని గుంపులుగుంపులుగా అడవుల్లోకి వస్తుంటారు. మంగళవారం వేకువజామున ఒంటి గంట ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి తారసపడ్డ స్మగ్లర్లు కూడా ఇలాగే వచ్చినట్టు తెలిసింది. వైకుంఠ ఏకాదశి నాడు దాదాపు 80 మందికిపైగా స్మగ్లర్లు శేషాచల అడవుల్లోకి వివిధ మార్గాల్లో ప్రవేశించినట్లు సమాచారం. వీరంతా మొదట దేవుడి బండ వద్ద ఉన్న విగ్రహానికి పసుపుకుంకుమ రాసి పండ్లు, ఆహార వస్తువులను నైవేద్యంగా పెట్టి పూజలు నిర్వహించిన ఆనవాళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించారు. దుంగలతో స్మగ్లర్లు తిరిగి వెళ్లేటప్పుడు ఎర్రచందనం ముక్కలుగా చేసి విగ్రహం ముందు నైవేద్యంగా పెట్టి ఉంది. దీన్ని గుర్తించిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆ ప్రాంతంలో క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు గాలిస్తుండగా స్మగ్లర్లు రాళ్లు, కత్తులు విసిరారు. ఆ సమయంలో రిజర్వు ఇన్‌స్పెక్టర్ భాస్కర్, టీమ్ సభ్యులు అప్రమత్తంగా వ్యవహరించడంతో కానిస్టేబుల్ హరికృష్ణ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఏమాత్రం ఏమరపాటుగా వున్నా సిబ్బందికి ప్రాణహాని కలిగివుండేది.

ఆట కట్టిస్తున్న టాస్క్‌ఫోర్స్..

ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు జిల్లాల అడవుల్లో ఉన్న ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే విషయాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు మూడు సంవత్సరాల కిందటే గుర్తించారు. తమిళనాడులోని ఐదు అటవీ ప్రాంతాల నుంచి 80 వేల మంది స్మగ్లర్లు, కూలీలు అక్రమ రవాణాకు వస్తున్నట్టు తెలుసుకున్నారు. ఐజీ కాంతారావు నేతృత్వంలో ఏర్పడిన టాస్క్‌ఫోర్స్ సభ్యులు అడవుల్లో స్మగ్లర్లు ఆగడాలను సాగనీయడం లేదు. రాష్ట్రంలోని కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, ఒంగోలు, కడప, తిరుపతి ప్రాంతాల్లోని అడవుల్లో వున్న ఎర్రచందనాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా టాస్క్‌ఫోర్స్ పనిచేస్తోంది.

ఘనంగా ఆరుద్ర దర్శన మహోత్సవం

తిరుపతి కల్చరల్: శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఆరుద్ర దర్శన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెల్లవారుజాము 2 నుంచి 4 గంటల వరకు మహావ్యాస ఏకాదశ రుద్రాభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. ధనుర్మాస నైవేద్యం సమర్పించిన అనంతరం ఉదయం 5.30 నుంచి 9.30 గంటల వరకు శ్రీ శివగామి సమేత నటరాజస్వామి వారు, శ్రీమాణిక్యవాసగర్ స్వామి వార్లను పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. సాయంత్రం శాస్త్రోక్తంగా దీపారాధన నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీ స్థానిక ఆలయాల డెప్యూటీ ఈఓ సుబ్రమణ్యం, ఏఈఓ శంకర్‌రాజు, ఇతర ఆలయ అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆకాశవాణిలో నేటి కార్యక్రమాలు (103.2, 107.5 MHz)

తెల్లవారుజామున
3.00–6.00: తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సుప్రభాతం, తోమాల, కొలువు సేవలు ప్రత్యక్ష ప్రసారం. తిరుపతి వైభవం

ఉదయం
6.00 : ప్రబోధగీతం
6.05 : ఆంగ్లంలో వార్తలు
6.10 : భక్తిరంజని
6.30 : సుభాషితం
6.35 : చేనూ– సేద్యం
6.45 : ప్రాంతీయ వార్తలు
6.55 : సంస్కృత వార్తలు
7.00 : ప్రసార విశేషాలు
7.05 : వార్తలు
7.15: సోదరి నివేదిత 150వ జయంతి సందర్భంగా ఆకాశవాణి తిరుపతి శ్రీరామకృష్ణమఠం సంయుక్తంగా నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమం
7.45 : రాగం–భావం (సమాచార సంగీత కదంబం)
8.15 : ఆంగ్లంలో వార్తలు
8.30 : జిల్లా సమాచారలేఖ
8.35: ఆల్బం–సినీ గీతాలతో కూర్చిన కార్యక్రమం
9.00 : వరదగుడి కార్యక్రమంలో పి.సుశీలగారు పాడిన యుగళగీతాలు
9.30: ఆకాశవాణి సంక్రాంతి కథోత్సవం–2018
9.45: చిత్రసీమ
10.00 : వివిధ భారతి కార్యక్రమాలు (తెలుగు సినిమా పాటలు)

మధ్యాహ్నం
12.00 : ఆంగ్లంలో వార్తలు
12.30 : వార్తలు
12.40 : శతవసంత సాహితీ మంజీరాలు
01.10: పసిడిపంటలు
01.20 : ప్రాంతీయ వార్తలు
01.30 : మన్‌చాహేగీత్ (హిందీపాటలు)
02.30: ఉత్తరాల తోటలో
3.00 : సఖిసహేలి (హిందీపాటలు)
4.00 : శాస్త్రీయ సంగీతం
4.30: వనితాలోకం

సాయంత్రం
5.00 : మీ మాట మీ పాట
5.30: యువవాణి
6.00 : ఆంగ్లంలో వార్తలు
6.05 : ప్రసార విశేషాలు
6.10 : సంస్కృత వార్తలు
6.15 : ప్రాంతీయ వార్తలు
6.25: జానపద గీతాలు
6.45 : తిరుప్పావు పద్దెనిమిదవ పాశురం
7.05 : వార్తలు
7.15 : కిసాన్ వాణి
7.45 : వికాసభారతి

రాత్రి
8.00 : ప్రాంతీయ వార్తలు
8.10: హలో ఆకాశవాణి పాటల ఫోన్ ఇన్ కార్యక్రమం (0877– 2246605, 2246606)
9.00 : ఆంగ్లంలో వార్తలు
9.30 : జాతీయ నాటిక
10.00: ఉత్తరాల తోటలో
10.30: వ్యాసపీఠంలో మహాభారత ప్రసంగాలు
11.00: ప్రసార సమాప్తి

తిరుపతి నుంచి బయల్దేరే రైళ్లు (ప్రతిరోజూ)

రైలునం.	రైలు పేరు(ప్యాసింజర్)	రాక	పోక
77269	తిరుపతి–కాట్పాడి	–	02.45
56041	తిరుపతి–పాండిచ్చేరి	–	04.25
66022	తిరుపతి–చెన్నై	–	05.10
57274	తిరుపతి–హుబ్లీ	–	06.05
77261	తిరుపతి–కాట్పాడి	–	07.00
57475	తిరుపతి–గుంతకల్	–	08.15
77267	తిరుపతి–కాట్పాడి	–	11.00
66033	చెన్నై–తిరుపతి–నెల్లూరు	–	11.25
57639	గుంతకల్–తిరుపతి–గుంటూరు	–	15.15
57411	గూడూరు–తిరుపతి–గూడూరు	13.00	13.45
77265	కాట్పాడి–తిరుపతి	13.05	13.40
56214	తిరుపతి–మైసూర్	–	21.10
57477	తిరుపతి–గుంతకల్	–	22.30
ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్ట్ రైళ్లు			
16204	గరుడాద్రి ఎక్స్‌ప్రెస్	05.35	06.45
16054	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	9.35	10.00
17480–82	తిరుపతి–పూరి–బిలాస్‌పూర్	–	10.35
17405	కృష్ణా ఎక్స్‌ప్రెస్	–	05.25
17210	శేషాద్రి ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు వైపు)	5.25	05.30
22615	కోయంబత్తూరు–యశ్వంత్‌పూర్–తిరుపతి	–	14.50
16381	ముంబాయి–కన్యాకుమారి	14.55	15.05
17430	రాయలసీమ ఎక్స్‌ప్రెస్	–	16.25
12763	పద్మావతి ఎక్స్‌ప్రెస్	–	17.00
16058	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	17.35	17.50
12733	నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్	–	18.25
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ వైపు)	18.30	18.35
17401	నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	–	19.40
17209	శేషాద్రి ఎక్స్‌ప్రెస్ (కాకినాడ వైపు)	17.55	18.00
17415	హరిప్రియ ఎక్స్‌ప్రెస్	–	21.00
17487	తిరుమల ఎక్స్‌ప్రెస్	–	20.30
12626	కేరళ ఎక్స్‌ప్రెస్	20.48	20.50
12863	హౌరా–యశ్వంత్‌పూర్	23.45	23.50

విచారణ కౌంటర్ ఫోన్ నెంబర్లు 0877-2251131, 2253380

సరళ రీతిలో సామవేద బోధన



వేదం కష్టమనుకున్నా సరళరీతిలో సామవేదాన్ని బోధించడంతో సులువుగా అర్థమవుతోంది. ప్రతిభావంతులైన అధ్యాపకులు, ఆధ్యాత్మిక చింతన గల వర్సిటీ ప్రాంగణంలో సామవేదాన్ని అభ్యసించడం మా సుకృతంగా భావిస్తున్నాం. వేద విద్యను అభ్యసించడం వల్ల క్రమశిక్షణ, సత్ప్రవర్తన అలవర్చుకుంటున్నాం.

- లీలాధర్‌శర్మ, శాస్త్రి (బీఏ)
తృతీయ సంవత్సరం, రాజస్థాన్

సామవేదాన్ని అభ్యసించడం మహాభాగ్యం



వేదిక్ వర్సిటీ అధ్యాపకులు చూపుతున్న చొరవతో వారి బోధనాపద్ధతులు, అధ్యాపకుల పర్యవేక్షణ, ఎప్పటికప్పుడు తప్పులు సరిదిద్దే విధానం చాలా బాగుంది. టీటీడీ ప్రోత్సాహంతో వేదవిద్యను అభ్యసించి టీటీడీ దేవాలయాల్లో ఉపాధి పొందాలనేది నా లక్ష్యం .

- కెవల్ శర్మ, ఆచార్య (ఎం.ఎ),
ఫైనల్ ఇయర్, నేపాల్

వేదం..అణువణువున నాదం

▶ Iవ పేజీ తరువాయి

గంధర్వులు, పంచమ స్వరంతో దేవ పితృరుషులు, దైవతాస్వరంతో పంచభూతాలు, నిషాదస్వరంతో యక్షులు సామగానం చేయడం వల్ల ప్రపంచం సుఖసంతోషాలతో ఉంటుందంటారు.

సామాజిక ప్రయోజనాలు

సామవేదం నుంచి మనిషి మానసిక, శారీరక రుగ్మతలను పార ద్రోలే చికిత్సా విధానం పుట్టింది. సామగానం ద్వారా పలు రకాల వ్యాధులకు (ఫైల్స్, పిల్లలకు మూగ, మూల వ్యాధి, సంతానప్రాప్తి, ఆయుష్షు) చికిత్సా పద్ధతులు పుట్టాయి. సామవేద మంత్రాలలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, స్త్రీ, పురుష ధర్మాలు, మానవజీవన విధానం, మానవకర్తవ్య నిష్ట, మానవకోర్కెలు తీర్చేవిధానం, ప్రపంచ సంక్షేమం సామవేదంలో చెప్పారు.

వేదిక్ వర్సిటీలో అధ్యయన పద్ధతి

2007 నుంచి సామవేదంలో రాణాయని, కౌథుమి శాఖల్లో శాస్త్రి (డిగ్రీ), ఆచార్య (పీజీ) తరగతులలో విద్యార్థులు ఈ వేదాన్ని అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం శాస్త్రి, ఆచార్య విభాగాలలో 36 మంది విద్యార్థులు సామవేదాన్ని అభ్యసిస్తున్నారు. సామవేదంలో ఎంఫిల్ ఇద్దరు, పీహెచ్‌డీ ముగ్గురు పరిశోధనలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, చెన్నై నుంచేగాక నేపాల్ నుంచి కూడా వచ్చి విద్యార్థులు వేదిక్ వర్సిటీలో విద్యను అభ్యసిస్తున్నారు.



వేదిక్ వర్సిటీ బోధనా భవనం

ఎస్వీసీఈకి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు



అవార్డు అందుకుంటున్న సుధాకర్ రెడ్డి

యూనివర్సిటీ క్యాంపస్: కరకంబాడీరోడ్డులోని శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ఎన్.సుధాకర్ రెడ్డికి ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అవార్డు లభించింది. శ్రీకాకుళం జిల్లా లోని టెక్కలి ఆదిత్యా ఇంజనీరింగ్ కళాశాలలో డిసెంబర్ 29న ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐఎస్‌టీఈ) 12వ వార్షిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఇంజనీరింగ్‌లో ప్రతిభ కనబరచిన అధ్యాపకులకు, విద్యార్థులకు ప్రతిభ అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీసీఈకి చెందిన ప్రిన్సిపాల్ ఎన్.సుధాకర్ రెడ్డి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికై పండా పున్నయ్య అవార్డు అందుకున్నారు. జేఎన్ టీయూ అనంతపురం వీసీ శ్రీనివాసకుమార్ చేతుల మీదుగా ఈ గోల్డ్ మెడల్, జ్ఞాపిక అందుకున్నారు.కార్యక్రమంలో ఐఎస్‌టీఈ ఏపీ చైర్మన్ లాల్‌కృష్ణ పాల్గొన్నారు.

కళాశాలలో సన్మానం

ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాల అవార్డు అందుకున్న కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డిని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది మంగళవారం సత్కరించారు. కళాశాల చైర్మన్ ఎ.గంగిరెడ్డి, కరస్పాండెంట్ ఎ.రావిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అంబవరం ప్రకాష్,ఎస్వీ మహిళాకళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

చోరీ కేసుల్లో నిందితులకు జరిమానా

తిరుపతి లీగల్: రెండు వేర్వేరు చోరీ కేసుల్లో ఇద్దరు నిందితులకు ఒక్కొక్క కేసులో రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.విజయ మంగళవారం తీర్పు చెప్పారు. తిరుపతి న్యూ బాలాజీ కాలనీలోని కె.ఎస్.నాగేశ్వరరెడ్డి ఒక ఇంటి నుంచి మరో ఇంటికి 2016 అక్టోబర్ 20వ తేదీ వస్తువులను వాహనాల్లో తరలించే సమయంలో మొత్తం రూ.5 లక్షలు విలువ చేసే నగలను ఒక బ్యాగ్‌లో పెట్టి ఆటోలో ఉంచాడు. అతను ఇంటిలోపలకు వెళ్లి వచ్చేలోపు తిరుపతి బొమ్మగుంటకు చెందిన ఆటో డ్రైవర్ కోడూరు ప్రసాద్‌రావు ఆటోను తీసుకెళ్లిపోయాడు. బాధితుడు నాగేశ్వరరెడ్డి ఫిర్యాదు మేరకు తిరుపతి సీసీఎస్ పోలీసులు కేసు దర్యాప్తు చేసి ప్రసాద్‌రావుపై కేసునమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి అతనికి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

మరోకేసులో...

తిరుమల బైపాస్‌రోడ్డులోని డాక్టర్ హరికుమార్‌కు చెందిన వల్లభా హాస్పిటల్లో గత ఏడాది మే 6వ తేదీ అర్ధరాత్రి అక్రమంగా ప్రవేశించి డాక్టర్ టేబుల్‌లోని రూ.40వేలు, అతని భార్య డాక్టర్ శోభనా టేబుల్లో రూ.10 వేలు, ఓ వీడియో రికార్డర్‌ను అపహరించుకెళ్లిన కేసులో ఏర్పేడు మండలం రాజులపాళ్యంకు చెందిన తోకల ఢిల్లీబాబు కు రూ.10 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. సీసీ ఎస్ పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.

చోరీ కేసుల్లో నిందితులకు రిమాండ్

తిరుపతి లీగల్: తిరుమలలో ఎస్ఎన్‌సీ కాటేజ్ 371/ఎ గదిలోకి అక్రమంగా ప్రవేశించి రూ.60వేల సొమ్ము, ఓ కెమెరా, సెల్‌ఫోన్‌లను అపహరించుకెళ్లిన కేసులో ముగ్గురికి ఈనెల 12వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర జలగాం జిల్లాకు చెందిన సంజయ్‌వసంతరావ్ జోషి అలియాస్ వసంత్, కర్ణాటక తుంకూర్ జిల్లాకు చెందిన ఎం.దేవరాజ్, నెల్లూరు జిల్లా కావలి తాలూకాకు చెందిన మేకల స్వాములు గత ఏడాది జూన్ 28న తెలంగాణా వరంగల్ జిల్లాకు చెందిన హరికిష్టకు చెందిన వస్తువులను అపహరించుకెళ్లగా అతను తిరుమల సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

మరోకేసులో...

తిరుపతి ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లో ఓ మహిళ పర్సులోని సెల్‌ఫోన్, బంగారు చెవికమ్మలను అపహరించుకెళ్లిన కేసులో ఒంగోలు జిల్లా చీరాల వీవర్స్‌కాలనీకి చెందిన ఎం.రాంగోపాల్‌కు ఈనెల 12 వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి ఐదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.విజయ మంగళవారం ఆదేశాలు జా రీ చేశారు. తిరుపతి సీసీఎస్ పోలీసులు, బాధితురాలు ఫిర్యాదు మేర కు కేసు దర్యాప్తుచేసి రామ్‌గోపాల్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.

సంక్రాంతికి గృహప్రవేశాలు

కమిషనర్ హరికిరణ్

- లబ్ధిదారులు వాటా చెల్లించాల్సిందే
- లేకుంటే ఇళ్లు బదలాయింపు



లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సుగుణమ్మ

తిరుపతి తుడా: దామినేడు వద్ద పూర్తి చేసుకున్న గృహ నిర్మాణాల్లో సంక్రాంతికి గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్ వెల్లడించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని లలిత కళా ప్రాంగణంలో మంగళవారం లబ్ధిదారులతో సమావేశమయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ 8వ తేదీ లోపు లబ్ధిదారులు తమ వాటా పూర్తిస్థాయిలో చెల్లించాలన్నారు. 10వ తేదీ లోపు లక్కీడ్రా ద్వారా ప్లాట్లు కేటాయిస్తామన్నారు. సంక్రాంతి కల్లా గృహప్రవేశాలు చేయించేలా ఏర్పాట్లు చేశామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దామినేడు సమీపంలో 61 బ్లాకుల్లో 1464 ఇళ్ల నిర్మాణం చేసినట్లు చెప్పారు. నిర్దేశించిన సమయానికల్లా లబ్ధిదారులు రూ.40వేలు చెల్లించని పక్షంలో తరువాత జాబితాలో సీనియారిటీ ప్రకారం ఇళ్ల బదలాయింపు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బాలస్వామి, ఆర్వో సేతుమాధవ్, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆర్భాటంగా సభలు

జన్మభూమి సభలను అధికారులు ఆర్భాటంగా నిర్వహిస్తున్నారు. పసుపు తోరణాలతో పెద్ద ఎత్తున అలంకరణ చేపట్టారు. సభ వేదికపైన, సంబంధిత శాఖల అధికారులకన్నా అధికార పార్టీ నేతలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా అధికార పార్టీ నాయకులు అధికారుల వద్దకు వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్నారు. అధికార పార్టీ సానుభూతి పరులకే ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రజలకు పథకాలు అందకుండా జన్మభూమి కమిటీ సభ్యులు అడ్డుపడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సభ జరుగుతున్న సమయంలో వృద్ధులు, వితంతువులు తమ గోడును వెళ్లగక్కారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా తమకు ఎందుకు మంజూరు కాలేదో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఐదు డివిజన్లలో ప్రారంభం

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తొలిరోజు మంగళవారం జన్మభూమి మా ఊరు సభలు ఐదు డివిజన్లలో ప్రారంభించారు. ఒకటో డివిజన్‌లో నిర్వహించిన జన్మభూమి సభను ఎమ్మెల్యే సుగుణమ్మ, కమిషనర్ సి.హరికిరణ్ ముఖ్య అతిథులుగా హాజరై అర్హులకు రేషన్, పెన్షన్, ఇళ్ల కేటాయింపులు చేశారు. కుటుంబ వికాసం – సామాజిక వికాసం అనే అంశంపై చర్చాకార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కారంపల్లిలోని తిమ్మినాయుడుపాళ్యం, పాత పంచాయితీ ఆఫీస్ కార్యాలయం, పెద్దకాపులేఔట్ కూడలి, ఎస్వీనగర్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, రామచంద్రపుష్కరిణి సమీపంలోని గాంధీభవన్ ట్రస్ట్ ప్రాంగణం, వరదరాజనగర్ చైతన్యస్కూల్‌లో జన్మభూమి సభలను నిర్వహించారు.

విద్యుత్ సమస్యలపై రేపు అవగాహన

తిరుపతి అన్నమయ్య సర్కిల్: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై వినియోగదారులకు ఈ నెల 4వ తేదీన అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్రీయ రైతు సేవా సమితి అధ్యక్షుడు కె.రాజేంద్రరెడ్డి తెలిపారు. చిత్తూరు హైరోడ్డు పాత మండీల సముదాయం వద్దనున్న మాధవ నాయుడు మండపంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్న ఈ సదస్సులో విద్యుత్ చార్జీలు, సరఫరా సమస్యలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇది చక్కటి వేదికని తెలిపారు.

స్కేటింగ్‌లో భాష్యం విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ బాలాజీ, రాజ్యలక్ష్మి

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి శ్రీపురం కాలనీలోని భాష్యం స్కూల్ విద్యార్థులు లిటిల్ చాంప్స్ స్కేటింగ్ టోర్నమెంట్‌లో ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ బాలాజీ తెలిపారు. ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డిసెంబర్ 31న నిర్వహించిన ఈ పోటీల్లో యూకేజీ విద్యార్థులు కామిశెట్టి ఖ్యాతి బంగారు పతకాన్ని, ఎస్.శ్యాం సుందర్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారని వెల్లడించారు. ఈ పతకాలను భాష్యం విద్యా సంస్థల జోనల్ ఇన్‌చార్జి లక్ష్మణ్ చేతుల మీదుగా మంగళవారం అందజేసినట్లు పేర్కొన్నారు. విజేతలను కోచ్ శివరాజేష్, ప్రిన్సిపాల్ బాలాజీ, లిటిల్‌చాంప్స్ ఇన్‌చార్జి కే.రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

పండుగ కానుకగా ఉద్యోగాలివ్వండి

తిరుపతి ఎడ్యుకేషన్ : ఎంతో కాలంగా ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తమకు సంక్రాంతి కానుకగా ఉద్యోగాలిప్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్ల సంఘం నాయకులు ఎమ్మెల్యే సుగుణమ్మను కోరారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మటముల గోవింద రాజు, పీతశటి కృష్ణయ్య పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

తిరుపతి లీగల్: మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడుపుతున్న 24 మందికి 87,250 రూపాయలు జరిమానా విధిస్తూ తిరుపతి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయికుమారి మంగళవారం తీర్పు చెప్పారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసులు 24 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఎస్వీ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యంతాగి వాహనం నడుపుతున్న ఒకరికి, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా అతివేగంగా వాహనాలు నడుపుతున్న ముగ్గురికి కలిపి రూ.8,500, ఈస్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న ఒకరికి రూ.750 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. రూరల్ పరిధిలో రేణిగుంటలో మద్యంతాగి వాహనం నడుపుతున్న 8 మందికి రూ.14,500, చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 5మందికి రూ.17,500, ఎమ్మార్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 5మందికి 13,500 రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

8న విద్యుత్ బీసీ ఉద్యోగుల సమావేశం



డిస్కం సీఎండీకి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరభద్రయ్య, నాయకులు

తిరుపతి రూరల్ : విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న విజయవాడలో సమావే శం నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరభద్ర య్య పేర్కొన్నారు. మంగళవారం తిరుపతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు క్రిమిలేయర్‌ను తొలగించాలని, జనాభా ప్రకారం ఓబీసీలకు రిజర్వేషన్లు పెంచాలన్న డిమాండ్‌తో ఈ సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 13 జిల్లాల్లోని విద్యుత్ బీసీ ఉద్యోగులు సమావేశంలో పాల్గొనాలని కోరారు. అనంతరం తిరుపతి ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం విద్యుత్ భవన్‌లో సీఎండీ ఎంఎం నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెడ్.వి.గణేష్, డిస్కం లైజన్ ఆఫీసర్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఉద్యోగుల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న ఈఓ సింఘాల్

తిరుపతి అర్బన్ : టీటీడీకి చెందిన స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రచురించిన 2018 నూతన డైరీ, క్యాలెండర్లను సోమవారం రాత్రి ఆవిష్కరించారు. టీటీడీ పరిపాలనా భవనంలో డైరీని ఈఓ సింఘాల్, క్యాలెండర్‌ను తిరుపతి జేఈఓ పోలా భాస్కర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటేశం, నాగార్జున, బ్యాంకు డైరెక్టర్లు వెంకటరమణారెడ్డి, కల్పన, చోడం మధు తదితరులు పాల్గొన్నారు.

యార్డు పనులు పూర్తి చేయండి



మాట్లాడుతున్న పద్మావతిపురం సర్పంచ్ వీరపల్లి గణపతినాయుడు

తిరుచానూరు : వర్మీ కంపోస్టు యార్డు పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని పద్మావతిపురం సర్పంచ్ వీరపల్లి గణపతినాయుడు అధికారులను కోరారు. పద్మావతిపురం పంచాయతీలో రూ.12లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో వర్మీ కంపోస్టు యార్డును నిర్మించారు. జన్మభూమి కమిటీ గ్రామ అధికారి మాధవనాయుడు, కాంట్రాక్టర్‌తో కలిసి మంగళవారం నిర్మాణ పనులను సర్పంచ్ పరిశీలించారు. చిన్నచిన్న పనులను పూర్తి చేసి వెంటనే వర్మీ కంపోస్టు యార్డులో కార్యకలాపాలు ప్రారంభించాలని సర్పంచ్ కోరారు.

వైలేటమ్మ సేవలు అభినందనీయం



వైలేటమ్మ దంపతులను సన్మానిస్తున్న ఈఎస్ఐ వైద్య బృందం

తిరుపతి (అలిపిరి) : ఈఎస్ఐ ఆస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌గా వైలేటమ్మ అందించిన సేవలు అభినందనీయమని సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ మజీద్ పేర్కొన్నారు. ఆస్పత్రిలో మంగళవారం వైలేటమ్మ పదవీ విరమణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైలేటమ్మ ఈఎస్ఐ నర్సింగ్ విభాగంలో 39 సంవత్సరాల పాటు విశేష సేవలందించారని కొనియాడారు. అనంతరం ఆస్పత్రి వైద్యులు, నర్సులు వైలేటమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ క్రిష్ణకుమారి, సీనియర్ వైద్యులు డాక్టర్ బాలశంకర్ రెడ్డి, రాజేంద్ర, రమణ కిషోర్, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైల్ ట్రైనీ అసోసియేట్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

తిరుపతి ఎడ్యుకేషన్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో రిటైల్ ట్రైనీ అసోసియేట్ ఉద్యోగాలకు ఎస్సీలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు న్యూబాలాజి కాలనీలోని మహేంద్ర ఎడ్యుకేషన్ సంస్థ మేనేజర్ మహేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు నెలల కోర్సుకు పదవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని, శిక్షణానంతరం అర్హత ఉన్న వారికి వివిధ రిటైల్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 8వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95819 33099 నంబరులో సంప్రదించాలని ప్రకటనలో ఆయన కోరారు.

క్రీడల్లోనూ రాణించాలి





చదువేగాక క్రీడలూ అవసరమేనని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అసోసియేట్ డీన్ డాక్టర్ వి.రాజరాజేశ్వరి తెలిపారు. గతనెలలో ఎన్‌జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర కళాశాలల క్రీడా, సాంస్కృతిక, వక్తృత్వ పోటీలు నిర్వహించిన విషయం విదితమే. అసోసియేట్ డీన్ రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ఆవరణలో విజేతలకు డీన్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే, రాబోవు క్రీడా పోటీల్లోనూ సత్తా చూపాలన్నారు.

– తిరుపతి స్పోర్ట్స్

గిరిజనులను పూజారులుగా నియమించాలి



ఈఓకు వినతిపత్రం అందజేస్తున్న వడిత్యా శంకర్‌నాయక్

తిరుపతి అర్బన్ : టీటీడీ పరిధిలోని ఆలయాల్లో గిరిజనులను పూజారులుగా నియమించాలని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్‌నాయక్ విన్నవించారు. టీటీడీ పరిపాలనా భవనంలో మంగళవారం ఆయన ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌ను కలసి వినతిపత్రం అందించారు. దేవాలయాల్లో సంస్కృత, వేదవిద్య అభ్యసిస్తున్న గిరిజనులకు అర్చకులుగా, ప్రచార కార్యకర్తలుగా నియమించాలని కోరారు. ఇందుకు అనుగుణంగా ఉన్న సుప్రీంకోర్టు తీర్పును కేరళ ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధమైన నేపథ్యంలో టీటీడీ కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

రుయాలో ఎన్‌ఏబీహెచ్ బృందం తనిఖీలు



పరిపాలన భవనం వద్ద ఎన్‌ఏబీహెచ్ బృందం

తిరుపతి (అలిపిరి) : నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్ (ఎన్‌ఏబీహెచ్) బృందం మంగళవారం రుయా ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహించింది. బోర్డు సభ్యులు డాక్టర్ ముక్తా నాగ్‌పాల్, ఆంటోనియా పుష్పరాజ్‌లు ఆస్పత్రిలోని పలు వార్డులను పరిశీలించారు. క్యాజువాలిటీ, ఓపీ బ్లాక్‌ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. అనంతరం రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, ఆర్ఎంఓ శ్రీహరిలతో సమావేశమై ఆస్పత్రి అభివృద్ధిపై చర్చించారు. బుధవారం బోర్డు సభ్యులు ఆస్పత్రి అభివృద్ధికి, రోగులకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన సూచనలు చేయనున్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

సాక్షి, తిరుమల: తిరుమలలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని టూ టౌన్ సీఐ వెంకటరవి తెలిపారు. తిరుమలకు మూడు కిలోమీటర్ల దూరంలోని వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలోని దుకాణదారులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో కలిగే లాభాలు వివరించారు. దుకాణాల్లో చోరీల నియంత్రణకు, అనుమానితులను ఎప్పటికప్పుడు గుర్తించే అవకాశం సీసీ కెమెరాలతో కలుగుతుందన్నారు. ఇందుకు దుకాణదారులు తమవంతు సహకారం అందించాలని సీఐ కోరారు. తమ దుకాణాల ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఈ సందర్భంగా దుకాణదారులు ముందుకు వచ్చారు.

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యం

తిరుపతి రూరల్ : జిల్లాలో వందశాతం స్వచ్ఛ గ్రామాలను సిద్ధం చేయడమే లక్ష్యమని డిస్ట్రిక్ట్ పంచాయతీ (డీపీఆర్సీ) రిసోర్స్ పర్సన్ షణ్ముగరామ్ తెలిపారు. తిరుపతి రూరల్ పుదిపట్ల పంచాయతీలో ఏర్పాటు చేస్తున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. పంచాయతీలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సర్పంచ్ రామకృష్ణయ్య, ఎంపీటీసీ సుధాయాదవ్‌లకు పలు సూచనలిచ్చారు.

జన్మభూమిలో మహిళావర్సిటీ విద్యార్థుల సేవలు

తిరుపతి అన్నమయ్య సర్కిల్: ప్రభుత్వం మంగళవారం చేపట్టిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో పద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులు పలు సేవలు అందించినట్లు వర్సిటీ జన్మభూమి కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ కె.మురగయ్య తెలిపారు. చంద్రగిరి మండలం రంగంపేట, పాత శానంబట్ల, దోర్నకంబాల, గంగుడుపల్లి పంచాయతీల్లో జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థినులు పాల్గొన్నారని పేర్కొన్నారు. అధ్యాపకులు, విద్యార్థినులతో ఏర్పాటు చేసిన జన్మభూమి–మా ఊరు ర్యాలీ కార్యక్రమాన్ని వీసీ ప్రొఫెసర్ దుర్గాభవాని జెండా ఊపి ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ సువర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

ఓంశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యే చెవిరెడ్డికి తీర్థ ప్రసాదాలను అందిస్తున్న ఓంశక్తి ఆలయ నిర్వాహకులు

తిరుపతి రూరల్ : తుమ్మలగుంటలోని ఓంశక్తి ఆలయంలో మంగళవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు గౌరమ్మ, పద్మమ్మ, భక్తులు పాల్గొన్నారు.



ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనుకోకుండా, మన నగర సమస్యలను మనమే పరిష్కరించుకుందాం. ఈ సమస్యల పరిష్కారంలో సహకరిచేందుకు 'సాక్షి' మీ వెంట నడుస్తుంది. మీకు ఎదురైన సమస్యను లేదా సంఘటనను ఫొటోతో సహా వాట్సాప్‌కు పంపండి. సమస్యను అధికారులు/ పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుంది.

వాట్సాప్ నంబర్ - 83748 10779

Praja Sankalpa Yaatra




అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..


బాదంపప్పును స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..

అలుపెరుగని అడుగులు

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ


సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

- ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

- మమతానురాగం


జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశిరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్

జననేతను చూడాలని..



వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.

దేశయ్య సంతోషం!



‘‘నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ..’’ అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.

పరిహారం ఇవ్వలేదన్నా



‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఊరి చివరనే పూరిపాకలు



‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలిసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.